ఆంధ్రపత్రిక దినపత్రిక
1—8—74 తేదీ నుండి చందా రేట్లు
పిడికత్రిక — 0—25 పైసలు

| | ఏజెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరమునకు — | రు. 88—00 | 95—20 |
| ఆరుమాసములకు— | రు. 44—00 | 47—60 |
| 3 మాసములకు— | రు. 22—50 | 24—30 |
| 1 మాసమునకు— | రు. 7—50 | — |

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

# ఆంధ్రపత్రిక

విజయవాడ
బుధవారం
28—8—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 146
పుటలు : 4
వెల : 25 పైసలు

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలని
పాలాల్ & కంపెనీ
మద్రాస్-3.

## మద్రాసు నగరానికి కృష్ణాజలాల సరఫరా సాధ్యంకాదని ఆంధ్ర ప్రభుత్వం జవాబు



"మరి పేదలకో..."

మద్రాసు, ఆగస్టు 27: మద్రాసు నగరానికి మంచి నీటి సరఫరాను అధికం చేసేందుకు అయిదు శతకోటి ఘనపుటడుగుల కృష్ణా జలాలను సరఫరా చేయవలసిందని తమిళనాడు ప్రభుత్వం అభ్యర్థనను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తిరస్కరించింది.

తమిళనాడు పి. డబ్ల్యు. డి శాఖామంత్రి శ్రీ పి. యు. షణ్ముగం మేడు రాష్ట్ర శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయాన్ని వెల్లడించారు.

కృష్ణాజలాలను సరఫరా చేయవలసిందిగా అభ్యర్థిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి లేఖ వ్రాశారని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆ లేఖకు ప్రత్యుత్తరమిస్తూ కృష్ణా జలాలలో తమ రాష్ట్రానికి కావలసిన వాటా అలించ లేదని, అందువలన కృష్ణా జలాలను ఏమాత్రమూ తమిళనాడుకు యిచ్చే స్థితిలో 'రాము లేదని తెలిపారని శ్రీ షణ్ముగం నివరించారు. ఇదిగా పుండగా నీరాధీం నుంచి తమిళనాడు పొందుతున్న జలాలను, కావేరీ జలాలలో తమిళనాడు వాటాలో భాగంగానే తాము పరిగణిస్తామన్న కైలరిని కర్నాటక ప్రభుత్వం అసు పరిస్తాందని కూడా ఆయన చెప్పారు.

అందుచేత గంగా— కావేరీ అనుసంధానం పథకాన్ని చేబట్టవలసిందిగా తమిళనాడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని బత్తిడి చేస్తోందని ఆయన అన్నారు. ఇందుకు మొదటి చర్యగా గోదావరి, పెన్నార్ నదులను కలపాలని తమిళనాడు ప్రభుత్వం సూచించినదన్నారు. గంగా— కావేరీ అనుసంధానం పథకంలో కృష్ణానది కూడా చేరివుండేనన్నలో దానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నట్లు తెలిసిందని ఆయన చెప్పారు.

వివిధ రాష్ట్రాలు విభిన్న వైఖరులను అనుసరిస్తున్న దృష్ట్యా అఖిలభారత దృక్పథాన్ని అనుసరించడం అవసరమని, కేంద్రం ఈ విషయంలో ముందడుగు కదిలి చర్యలు తీసుకోవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు.

—:o:—

### స్వతంత్ర దేశంగా గినీ—బిస్సావూ

లిస్బన్, ఆగస్టు 27: గినీ—బిస్సావూను సార్వ సత్తాక స్వతంత్ర గల దేశంగా పోర్చుగల్ వచ్చే నెల 10 వ తేదీన గుర్తిస్తుంది. లిస్బన్‌లో నిన్న ఈ మేరకు ఒక ఒప్పందం పై సంతకాలు జరిగాయి.

గినీ— బిస్సావూలో యుద్ధ విరమణకు కూడా అంగీకారం కుదిరింది. ఒప్పందంపై పోర్చుగల్ ప్రభుత్వం తరపున విదేశాంగమంత్రి మేరియో సోయర్స్, గినీ—బిస్సావూ జాతీయ వాదుల తరపున గినీ రక్షణ శాఖ ఉపమంత్రి పెడ్రోపైరస్ సంతకాలు చేశారు.




## ఉపరాష్ట్రపతి పదవికి శ్రీ జట్టి ఎన్నిక

న్యూఢిల్లీ, ఆగస్టు 27: ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. డి. జట్టి ఎన్నికయ్యారు. ఆయనకు 521 వోట్లు వచ్చాయి.

శ్రీ జట్టిలో పోటీచేసిన ప్రతిపక్షాల

అభ్యర్థి శ్రీ ఎస్. ఇ. హెూరాకు 141 వోట్లు లభించాయి.

పార్లమెంటు ఉభయ సభలకు చెందిన 672 మంది సభ్యులు వోట్లు వేశారు.

కాంగ్రెసు అభ్యర్థికి 78.7 శాతం వోట్లు లభించాయి. శ్రీ హెూరాకు 21.3 శాతం వోట్లు పడినవి.

ఎన్నికల ని ర్వహణాధికారి శ్రీ ఎస్.ఎన్. సేక్సేనా ఎన్నికల ఫలితాన్ని ప్రకటిస్తూ, పదివోట్లు చెల్లలేదని, వాటిని నిరాకరించామని చెప్పారు.

40 మంది సభ్యులు పోలింగులో పాల్గొనలేదు.

పోలింగులో 36 మంది సి.పి.యి. సభ్యులు, 8 మంది ముస్లింలీగ్ సభ్యులు పాల్గొనలేదు. పార్లమెంటు ఉభయ సభలలో మొత్తం సభ్యుల సంఖ్య 767.

లోక్‌సభలో అయిదు, రాజ్యసభలో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నవి.

పోలింగు ఈ రోజు ఉదయం పదిగంటలకు ప్రారంభమయింది. సాయంత్రం 5 గంటలకు ముగిసింది. మొదటి మూడు గంటలలోను 563 మంది వోట్లు వేశారు. ఆ తర్వాత 5 గంటలలోగా 109 మంది సభ్యులు వోటు చేశారు.

వోట్ల లెక్కింపు సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమైంది. కొద్దిసేపటిలోనే ఫలితం ప్రకటించబడింది.

## 2 లక్షల రైల్వే ఉద్యోగుల సర్వీసు విచ్ఛిత్తి మాఫీ

న్యూఢిల్లీ, ఆగస్టు 27: ఇటీవల సమ్మెలో పాల్గొన్న రైల్వే ఉద్యోగులలో ఇంతవరకు రెండు లక్షల మంది సర్వీసు విచ్ఛిత్తి మాఫీ చేయడం జరిగిందని రైల్వేమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నేడు రాజ్యసభకు తెలియజేశారు. ఉద్యోగాలలో నుంచి తాత్కాలికంగా తొలగించబడిన ఉద్యోగులలో 8540 మందిని తిరిగి నియమించడమైనదని, అట్లనియమించిన వారిలో 7750 మందిని కూడా తిరిగి ఉద్యోగాలలో నియమించాలని ఆయన చెప్పారు.

సమ్మెలో 5.91 లక్షల మంది ఉద్యోగులు పాల్గొన్నారని ఇందులో 18500 మంది పై క్రమశిక్షణ చర్య తీసుకొన్నామని మంత్రి అన్నారు. సర్వీసు విచ్ఛిత్తి మాఫీకి సంబంధించి వ్యక్తుల కేసులను పరిశీలిస్తున్నామని ఇది నిరంతరంగా జరిగే క్రియ అని ఆయన చెప్పారు.

లోజనారీ కూలీల విషయంలో పనిసుంచి తొలగించబడిన 18500 మందిలో ఇదివరకే 18 వేల మందికి తిరిగి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. మిగతా వారిని కూడా పని లోకి తీసుకోవడం అనేది ఆయా రైల్వేల లోని అవసరాల పై ఆధారపడి వుంటుందన్నారు.

రైల్వే సిబ్బంది సంఘాలతో చర్చలను పునఃప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని రైల్వేమంత్రి శ్రీ సమర్‌గుహ అడిగిన ప్రశ్నకు శ్రీ మిశ్రా లిఖిత పూర్వకంగా జవాబిస్తూ రైల్వే వ్యవస్థలో సంస్థ తింపులు జరపడానికి గుర్తించబడిన రెండు సమస్యలు (జాతీయ రైల్వే ఉద్యోగుల సమస్యా, అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమస్యా) రగు సిద్ధాంతాలు వున్నాయని చెప్పారు.

—:o:—

### రైల్వేల ప్రకటనలు: లోక్‌సభలో రభస

న్యూఢిల్లీ, ఆగస్టు 27: రైల్వే సమ్మె జరిగిన సందర్భంలో తూర్పు, ఆగ్నేయ రైల్వేల అధికారులు పత్రికలకు ఇచ్చిన వ్యాపార ప్రకటనల వివరాలను వెల్లడించడానికి నేడు లోక్‌సభలో ప్రభుత్వం నిరాకరించడంతో గందరగోళం చెలరేగింది.

ప్రతిపక్ష సభ్యులు తీవ్ర నిరసన తెలిపారు.

ఈ విషయం రహస్యమైనదని రైల్వేల ఉపమంత్రి శ్రీ షంభూరేషి చెప్పారు ఈ విషయం రహస్యమైనదని చెప్పడం పవిత్రమేనా అని ప్రతిపక్ష సభ్యులు సభాపతిని గట్టిగా అడిగారు.

ప్రకటనల గురించి రేడియో, సమాచార శాఖ మంత్రితో సంప్రదించగలమని శ్రీ షంభూరేషి చెప్పారు. ఈ సమస్యను రేపటికి వాయిదా వేద్దామని శ్రీ వాజ్‌పాయ్ చేసిన సూచనను సభాపతి ఆమోదించారు

పార్లమెంటు వోటు చేసే ఏ ఖర్చుకైనా ప్రభుత్వం వివరాలు చెప్పవలసిన బాధ్యత వున్నదని శ్రీ వాజ్‌పాయ్, శ్రీ జ్యోతిర్మయి బాసులు అన్నారు.

## హైదరాబాద్‌లో మత్తు మందులదొంగవర్తకం: రాజమల్లు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27: మత్తు కలిగించేమందుల దొంగవ్యాపారం హైదరాబాద్‌లో జరుగుతున్నదని రాష్ట్ర ఆరోగ్య, వైద్యశాఖామంత్రి శ్రీ కె. రాజమల్లు నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

పెథడిన్, మోర్ఫియా తదితర మత్తు మందులు ఇక్కడ అమ్ముతున్నారని, సంస్థలు, కొందరు విద్యార్థులు కూడా వీటికు అలవాటు పడ్డారని ఆయన తెలిపారు

శ్రీ రాజమల్లు తన ప్రకటనలో ఇంకా యిలా పేర్కొన్నారు

"ఈ మత్తుమందుల వ్యాపారాన్ని మనిషి షాపులయజమానులు, కొందరు వైద్య వృత్తిలోనివారు చేస్తున్నారు. ఈ ముఠాను మా మంత్రిత్వశాఖ అణచివేయడలచింది పూర్తి సమాచారాన్ని త్వరలోనే ప్రకటిస్తాను

ఈ నెల 2వ తేదీన మా మంత్రిత్వశాఖకు చెందిన అధికారులు హైదరాబాద్‌లోని [illegible] ప్రముఖ మందుల దుకాణం ఖాదీ దాడి జరిపారు. మత్తుమందులను తెప్పించడానికి ఈ దుకాణదారునికి లైసెన్సు లేదు కాని ఆ దుకాణంలో, 22 ప్యాకెట్లు మత్తుమందులు వున్నవి వీటిలో పెథడిన్, మోర్ఫియా తదితర రకాలమత్తుమందులు వున్నాయి

ఈ నెల 21వ తేదీన ఒక అపుషధాల తయారీ లేబరేటరీపై దాడి జరిగింది పెథడిన్ పరఫరాకు సంబంధించిన ఏకవుట్టలో ఇక్కడ అవకతవకలు బయటపడినాయి

శ్రీ ఎమ్. వి ధామస్ ఆహార, అపుషధాల విభాగం ఆదనపు డైరెక్టరుగా జూలై 29న బాధ్యతలు స్వీకరించిన తర్వాత కల్తీమందులు ఆహార పదార్థాల నిరోధక కార్యక్రమంలో అనేక దాడులు జరిగాయి

విభాగాధ్యక్షులపాలన కట్టుదిట్టం చేయాలని నిర్ణయించాము ఇందువిమిత్తం ప్రభుత్వం రు 2 లక్షలు మంజూరు చేసింది

నిఘాచర్యలకోసం ప్రతిజిల్లా కు ఒకసబ్ ఇన్‌స్పెక్టరును నియమించాలని నిర్ణయించాము

మా మంత్రిత్వశాఖలోని నిఘావిభాగం అధికారులు నగరంలో ఒక ప్రయివేటు బ్లడ్‌బ్యాంక్‌పై దాడి చేశారు. ప్రివెంటివ్ మెడిసిన్ ఇన్‌స్టిట్యూట్‌లోని అసిస్టెంట్ డైరెక్టర్ తమ సంస్థలో గల బ్లడ్‌బ్యాంక్ లోని నరకను దొంగిలించి ఇద్దరు ఉద్యోగులు గల ఒక ప్రయివేట్ "బ్లడ్ బ్యాంకు"కు విక్రయిస్తున్నట్లు ఆరోపణ వచ్చింది. ఈ అసిస్టెంట్ డైరెక్టరును ఆ పదవి నుంచి మార్పు చేశారు దర్యాప్తు జరుగుతోంది. ఈయనపేరు డాక్టర్ తయుబుల్ రాజు. ప్రయివేట్ బ్లడ్‌బ్యాంకులోని ఉద్యోగులు : పి బి మూర్తి ఇతను శిక్షణ పొందినవారు మరొకరు శంకరయ్య. ఈయన పెక్నీషియన్ ఈ ప్రయివేట్ బ్లడ్‌బ్యాంకు జి. రాములు అనే ఆతనిపేర వున్నది.

సుల్తాన్‌బజారులో డాక్టర్ ఆర్. ఎస్. రామమూర్తి అనే వైద్యుడు పడుపుతున్న పంటివ్యాధుల ఆసుపత్రిపై నిఘావిభాగం వారు దాడిచేసి ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన కొన్ని మందులను పట్టుకుని వాటిని స్వాధీనపరచుకున్నారు.

ఇదిగాక నిఘావిభాగం అధికారులు నేయి, వంటనూనెలు, పప్పులు మొదలైన ఆహార పదార్థాల దుకాణాలపై దాడి చేసి కల్తీ వున్నట్లు అనుమానించిన వాటిని స్వాధీనపరచుకుని రసాయన పరీక్షకు పంపారు. రసాయన ఫలితాలు తెలియగానే ఆయా వ్యాపారులపై కేసులు పెడతారు.

### వైద్యశాఖలో ఖాళీలు

ఖాళీగావున్న జిల్లావైద్య, ఆరోగ్యశాఖాధికారి పదవుల భర్తీ విషయమై విలేకరులు ప్రశ్నించారు

మంత్రి శ్రీ రాజమల్లు సమాధానమిస్తూ 14 జిల్లాలలో ఈ ఖాళీలు కలవని, పక్షం రోజులలో ఈఖాళీలు భర్తీకాగలవని చెప్పారు.

ఎమ్. బి బి ఎస్. కోర్సుకు ప్రవేశపరీక్ష నెట్టడం సరిలేనిదని, దీనివల్ల అర్హత గల విద్యార్థులకు సీటు లభించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

## భారతదేశంలో వరి పంట 20 లక్షల టన్నులు తగ్గే సూచన

వాషింగ్టన్, ఆగస్టు 27: ఈ వర్షాకాలంలో ఆసియాలోని కొన్ని ప్రాంతాలలో నడి మేసిన వాతావరణ పరిస్థితులు ఏర్పడి ఉండడాన్ని బట్టి 1974—75 లో ప్రపంచ వరిపంట 1973—74 సంవత్సరం పంట కంటే కొన్ని లక్షల టన్నులు తక్కువగా ఉండవచ్చునని అమెరికా వ్యవసాయశాఖ తెల్పింది.

భారతదేశంలో ఇటీవల వారాలలో కొంత ఎక్కువగా వర్షాలు పడినప్పటికీ, మొత్తం మీద వర్షపాతం సగటుకంటే తక్కువగా ఉంది. అందువల్ల పంట కనీసం 20 లక్షల టన్నులు తగ్గవచ్చునని భావిస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం వివరించింది.

థాయిలాండ్ ఈశాన్య ప్రాంతంలో ఒక నెల రోజులుగా వర్షాలు పడకపోవడం వల్ల, మరొకసారి అత్యధికమైన పంట పండే అవకాశాలు దెబ్బతిన్నాయి. అక్కడ ఎనిమిదిలక్షల టన్నుల వరిపంట నష్టం కావచ్చునని తాజా వార్తలు సూచిస్తున్నాయి.

అనావృష్టి మూలంగా దక్షిణ వియత్నాం, ఫిలిప్పీన్స్ ప్రాంతాలలో కూడా పంటదెబ్బతిని వుండవచ్చు. బంగ్లాదేశ్‌లో వినోతమైన వరదలు రావడం వల్ల, 1974—75 లో పంట గత సంవత్సరం పంటకంటే తగ్గవచ్చు. గత సంవత్సరం అక్కడ అత్యధికమైన పంట పండింది.

అయితే ఆసియాలోని మిగతా ప్రాంతాలలో ఇలాంటి సమస్య లేవీ కనిపించడం లేదు. శ్రీలంక, ఇండోనేసియాలలో మంచి పంట పండింది. జపాన్, కొరియాలలో పంట దిగుబడి నిలకడగా ఉండవచ్చునని భావిస్తున్నారు.

పశ్చిమ ఐరోపాలోను, అమెరికాలోనూ పంటలు బాగా ఉంటాయని ఆశిస్తున్నారు.

### పాకిస్తాన్‌లో మరి ఆరు నెలలు అత్యవసర పరిస్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : ఆరు నెలలు అత్యవసర పరిస్థితి సాగించాలన్నదానికి నిరసనగా పాకిస్తాన్ పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

దేశంలో పరిస్థితులు మామూలుగా ఉన్నందున అత్యవసర పరిస్థితిని కొనసాగించవలసిన అవసరంలేదని ప్రతిపక్ష నాయకుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ చెప్పినట్లు పాక్ రేడియో పేర్కొన్నది.

దేశం నేడు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం స్పష్టీకరించివేస్తాయని తారాబెల్ దాండద్ జరిగే లోటుపాటులకు భుట్టో ప్రభుత్వంతో బాధ్యత అన్నారు.

దేశ సరిహద్దులలో పరిస్థితి దుస్థితి, దేశంలోని పరిస్థితులు దుస్థితి అత్యవసర పరిస్థితిని కొనసాగించవలసిన అవసరం ఏర్పడిందని మంత్రి శ్రీ రఫీరజా లీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పేర్కొన్నారు.

సంయుక్త సమావేశంవారు తీర్మానాన్ని ఆమోదించారు.

## సోయుజ్-15 ప్రయోగం

మాస్కో, ఆగస్టు 27 : సోవియట్ యూనియన్‌నేడు సోయుజ — 15 అనే వ్యోమనౌకను అంతరిక్షంలోకి పంపిందని 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ నౌకలో వ్యోమగాములు లెఫ్టినెంట్ కర్నల్ జెన్నడిసరభనోవ్, ఫ్లయిట్ ఇంజనీర్ లెవ్‌డెమిన్‌లు ఉన్నారు.

సోయుజ—14, సాల్యూట్—3 వ్యోమ నౌకలు జరిపిన ప్రయోగాలను, పరిశోధనలను ఈ వ్యోమ నౌక కొనసాగిస్తుంది,సోయుజ 15 అంతరిక్షంలో ప్రయోగశాలను ఏర్పాటు చేసుకుంటుంది. ఈ నౌక గతరాత్రి 1—30 గంటలకు అంతరిక్షంలోకి పంపబడింది.

వ్యోమగాములలో ఒకరైన డెమిన్‌కు మనుమడు కూడా ఉన్నాడు. వయసు మళ్లినవ్యోమగామి అంతరిక్ష ప్రయాణం చేయడం ఇదే ప్రథమం.

మధురై, ఆగస్టు 27: తమిళనాడు ప్రభుత్వం రామనాడ్‌జిల్లాకు రెండువేల టన్నుల బియ్యం తంజావూరు జిల్లానుంచి కేటాయించినట్లు ప్రకటన జరిగింది.

### చిన్న రైతుల అభివృద్ధి పథకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27: చిన్న రైతుల అభివృద్ధి పథకాల అమలుకు భద్రాచలం, కరీంనగరం, వరంగల్, చంద్రపూరం ప్రాంతాలను ఎన్నిక చేశారు.

ఈ పథకాలకు రు. 75 లక్షలు కేటాయించారని జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి ప్రకటించారు.

## అవినీతికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం: జయప్రకాశ్ విజ్ఞప్తి

లక్నో, ఆగస్టు 27 : అవినీతి, సాంఘిక అన్యాయం, ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలను ఇలాంటి తదితర సమస్యలకు వ్యతిరేకంగా తిరుగుబాటు జరుపవలసిందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ ఉత్తరప్రదేశ్ ప్రజలకు దేశంలోని ఇతరప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అయితే ఆందోళన శాంతియుతంగాఅహింసాయుతంగా జరగాలనీ, లేకపోతే అది నియంతృత్వానికి దారితీసి, వినాశకర పరిణామాలు సంభవిస్తాయనీ కూడా ఆయన నిన్న సాయంత్రం ఇక్కడ ఒక పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ హెచ్చరిక చేశారు.

ప్రజలు గృహ సంబంధమైన సమస్యలతో సతమతం అవుతున్నందున ప్రస్తుతానికి వారు తమకాలాన్ని, శక్తియుక్తులను అంతగా వినియోగించగల స్థితిలోలేరని, అందువల్ల ఉద్యమంలో పాల్గొనేందుకు వారు తమపిల్లలను అనుమతించాలని శ్రీ నారాయన్ అన్నారు.

మహాత్మాగాంధి నిర్వచించినవిధంగా దేశంలో నిజమైన ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచి, పటిష్టం చేయగలిగినవారు యువజనులేనని శ్రీ నారాయన్ తెల్పారు.

శ్రీమతి గాంధి, ఆమె పార్టీ నాయకులు ప్రవచిస్తున్న ప్రజాస్వామ్యం పట్టి బూటకమనీ, ఈ వింతరకం ప్రజాస్వామ్యంతో ప్రజలు ప్రభుత్వ వ్యవహారాలలో పాల్గొనడం బూతుక్కువలనీ, ప్రజా ప్రతినిధులు ప్రజల అభీష్టాన్ని, ఎంత మాత్రం గౌరవించడం లేదనీ ఆయన విమర్శించారు.

తాము ప్రజాస్వామ్యాన్ని బలపిహరుస్తున్నట్లు ప్రధానమంత్రి, అధికార పక్షానికి చెందిన ఇతర అగ్రనాయకులు తమపై చేసిన ఆరోపణలను శ్రీ నారాయన్ ఖండిస్తూ, ఎవరు బలపిహరుస్తున్నారో, ఎవరు పటిష్టం చేస్తున్నారో ప్రజలే నిర్ణయించాలని అన్నారు.

## రాబడిపన్ను అధికార్ల దాడులకు గురియైన వారి పేర్ల వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గనేశ్, ఇటీవల బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసు నగరాలలో గుప్తధనాన్ని బయటకు లాగేందుకు అనేక దాడులు, సోదాలు జరిగాయని నేడు రాజ్యసభలో చెప్పారు.

1974 జనవరి నుంచి ఇటీవలి వరకూ రాబడిపన్ను అధికార్లు ఢిల్లీ బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలలోనూ ఇంకా ఇతర చోట్ల ఎవరెవరి ఇండ్లపై దాడి చేసినవి వెల్లడిస్తూ సభవారికి మంత్రి శ్రీ గనేశ్ ఒక జాబితా అందజేశారు. ఎంతెంత ఆస్తి పట్టుకున్నదీ కూడా ఆ పత్రంలో పేర్కొన్నారు.

ఈ సోదాలలో దొరికిన సొత్తును బట్టి, సోదా ప్రయోజనకరమని తేలుచేగాక, దూస్తీకేట్ అకవుంటు పుస్తకాలు, డబ్బు విశేషంగా దాచిపెట్టినట్టు తెలిపే పత్రాలు కూడా దొరికాయని ఆయన చెప్పారు.

ఎవరెవరి ఇళ్లపై దాడి జరిగినదో, వారి వారివద్ద దొరికిన సొత్తు విలువ ఎంతో తెలుపుతూ పై పేజీలు చేసిన 13పేజీల జాబితాసభవారికి సమర్పించబడింది.

పన్ను ఎగవేత గురించి దర్యాప్తు చేయడానికి ప్రత్యేకంగా నియమించబడిన విభాగం వారు రెండు సంస్థలకు సంబంధించిన కేసులు తిరుగలేడిందని, సంపదపన్ను, దానాలపన్ను ఆదాయంపన్ను నుదింపు కేసులు దాఖలచేస్తున్నదని, ఈ రెండు సంస్థలలో ఒకటైన బజోరియా జలాన్ సంస్థపై మళ్లీలు దిపాజిట్ చేయనందుకు కేసు పెట్టడం జరిగిందని శ్రీ గనేశ్ వివరించారు

శ్రీ కులకర్ణి (వర్షకు జవాబు చెబుతూ, ప్రస్తుతం సివిల్స్‌కమిటీ పరిశీలనలో ఉన్న పన్నుల చట్టం సవరణ బిల్లువల్ల గుప్తధనాన్ని బయటకులాగి పన్ను ఎగవేతదార్లను పట్టుకోడానికి వీలవుతుందని అన్నారు

బుద్ధిపూర్వకంగా పన్నులు ఎగవేసినవారిపైన, తప్పుడు స్టేట్‌మెంట్లు దాఖలు చేసినవారిపై కేసులు దాఖలు చేయడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుందని మంత్రి చెప్పారు.

ప్రభుత్వం లాభాలకు చర్యలుగా దాడులు ధనం కోసం సోదాలు జరపడం, దొంగఆకవుంటు పుస్తకాలను, పత్రాలను స్వాధీనపరచుకోవడం, తప్పుడు స్టేట్‌మెంటు దాఖలు చేసే వారిని కనిపెట్టి పట్టుకోవడం ఇవి— అవలంబిస్తున్న పని ఆయన వివరించారు.

—:o:—

వాషింగ్టన్, ఆగస్టు 27 అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ హెన్రీకిసింజర్ ఈ సంవత్సరాంతంలోగాని, లేదా వచ్చే సంవత్సరారంభంలోగాని చైనాలో సందర్శించవచ్చునని విదేశాంగశాఖ అధికార్లు ఇవాళ వెల్లడించారు.

అధ్యక్షుడు జెరాల్డ్‌ఫోర్డ్ ఇంతలో చైనా సందర్శించాలని అనుకోవడంలేదని కూడావారు అన్నారు.

## ధర్మాపురం సర్పంచ్ హత్య

గుంటూరు, ఆగస్టు 27 : ధర్మాపురం (దుర్గివద్ద) సర్పంచి శ్రీ ఉన్ని నారాయణ హత్యచేయబడినట్లు ఇక్కడికి చేరిన వర్తమానంవల్ల తెలుస్తోంది. పోలీసు కథనం ప్రకారం శ్రీ ఉన్ని నారాయణ పొలమువద్ద నిద్రించుచుండగా 12మందిదాడిచేసిఅతనినిచంపి తలనరికి తలను ఎత్తుకుని వెళ్ళారు. పోలీసులు నేరస్థులకొరకు గాలించుచున్నారు. ఇంకా అరెస్టులు ఏమి జరుగలేదు. జిల్లాపోలీసు సూపరింటెండెంటు శ్రీఆర్. ప్రభాకరరావు స్వయంగా పర్యవేక్షించుటకు అక్కడకు వెళ్ళారు.

### సబ్బుల అమ్మకం

జనసంఘ్‌నాయకత్వంలో నేడుపట్టణ బిరాదా ఫ్యాన్సీ వర్తకులు సుమారు 30 వేల రూపాయల విలువగల సబ్బులు వగ్గెరా కంట్రోలు ధరకే కన్యకాపరమేశ్వరి గుడివద్ద, బ్రాడీపేట కూడలిలో విక్రయించారు. ఈ విక్రయముల కార్యక్రమమునకు శ్రీయుతులు ఎనమాపూర్ణచంద్రరావు, కాకరపర్తి వెంకటేశ్వర్లు, గోటూ వెంకటేశ్వర్లు ప్రభృతులు నాయకత్వం వహించారు. (స్వ.వి.)

—:o:—

## భద్రాచలంకు వరదకట్ట

భద్రాచలం, ఆగస్టు 27 : భద్రాచలం పట్టణానికి గోదావరి వరద తాకిడిని అరికట్టే, ఎదిక్కు పథకంను న్యూఢిల్లీలోని వరదల నిరోధక సంఘం ఆమోదించింది.

ఈ పథకంకు రు. 36 లక్షల రూపాయలు వ్యయం అవుతుందని స్థానఘట్టాలు కూడా నిర్మిస్తారని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది. అవసరమైన నిధులు కేటాయించగానే ఈ సంవత్సరమే పని ప్రారంభిస్తారు.

—:o:—

### కేంద్ర మంత్రులతో శ్రీ కరుణానిధి చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్, ప్రణాళికామంత్రి శ్రీ డి. పి. ధార్‌లను కలుసుకున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు. రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్‌ఆలిఅహ్మద్‌ను కలుసుకునేవారాన్నట్లు తెలియ తెలారు.

## మారుతీ కంపెనీ వాటాలకిచ్చిన దిగుమతి లైసెన్సులు: సమాచారం తెల్పడంలో జాప్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : మారుతి లిమిటెడ్ కంపెనీ ప్రధాన వాటాదారులకు సంబంధించిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంలో జాప్యానికి కారణాలను వివరిస్తూ వాణిజ్య శాఖామంత్రి ప్రొఫెసర్ డి. సి. చటోపాధ్యాయ లోక్‌సభ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా లిఖిత పూర్వకంగా లోక్‌సభలో సమర్పించినట్లు తెలిపారు.

వారు ప్రస్తావించిన కొన్ని అంశాలు సభాపతి శ్రీ బి. ఎస్. థిల్లాన్ ప్రత్యుత్తరమిస్తూ "ఇందులు నడుచుకుంటుందనా చూస్తే లభ్య" జాప్యాన్ని గూర్చి అయిదురోజు వ్యాఖ్య చేయగోవున్నారు.

1973 జనవరి 27వ తేదీన శ్రీ మహతి సూయే అడిగిన ఒక ప్రశ్నలో మారుతిలిమిటెడ్ కంపెనీలో రు 10 వేలు అంతకుమించిన పెట్టుబడులు పెట్టిన ప్రధాన వాటాదారులకు కంపెనీ లైసెన్సులు అభ్యర్థిస్తే దిగుమతి లైసెన్సుల వివరాలు అడిగారనీ, ఆ లైసెన్సులలో వేటికి సరిస్వరం నూర్చుకునే నీలుకి గించబడిందో కూడా ఆయన తెలుసుకోవాలనీ శ్రీ చటోపాధ్యాయ వివరించారు.

1973 మే 18వ తేదీ నాటికి మారుతి లిమిటెడ్ కంపెనీలో రు 10 వేలు అంతకుమించిన విలువగల వాటాలు గలవారు వెక్కు కంపెనీలు సహా—వందమందికి పైగా ఉన్నారని మంత్రి చెప్పారు. లైసెన్సులు పొందే అధికారులు ఒకటికంటే ఎక్కువ లైసెన్సింగ్ వ్యవధులలోపందుపంటికి పైగా ఇవ్వబడినట్లైసెన్సులు సంబంధించిన సమాచారం సేకరించవలసి ఉన్నదనీ, ఇలాంటి సమాచారం లైసెన్సింగ్ కార్యాలయాలలో సిద్ధంగా ఉండదనీ, దీనికి విడిగానే ఒక్కొక్క ఫైలునుంచి సేకరించవలసి ఉంటుందని ఆయన వివరించారు.

"నా భారతీయ సోదరీ సోదరులారా! ఏకతా జయించాలంటే, రాజ్యాలను పరిపాలించాలంటే కాదు! ఇతరులకే ఊరట్నిచ్చేందుకు తన పదవులు, రాజ్యాలు త్యాగించారు. రాళ్ళలో కలిసిపోయారు!"
కృష్ణ
సత్యజయా ప్రొడక్షన్స్
అల్వారి సీతారామరాజు
సినిమాస్కోపు & ఈస్ట్‌మన్ కలర్
పద్మాలయా ప్రొడక్షన్స్

## అత్యవసర స్థితి కొనసాగింపుపై చర్చకు లోక్‌సభలో విజ్ఞప్తి: సభాపతి సమ్మతి

న్యూఢిల్లీ, ఆగస్టు 27 అత్యవసర పరిస్థితి కొనసాగింపునకు సంబంధించి కొన్ని రాజ్యాంగ సమస్యలపై ప్రభుత్వం ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ప్రకటించాలనీ, దానిపై చర్చ జరగాలని సంస్థాగాంగ్రెసు నాయకుడు శ్రీ శాదనందన్‌మిశ్రా లోక్‌సభలో కోరారు

శ్రీ మిశ్రా సూచనను ప్రతిపక్ష నాయకులు శ్రీయుతులు హిరేన్ ముఖర్జీ, వడ్డుతి హుయే, ఎ బి వాజపాయ్, ఎస్ ఎం బెనర్జీ బలపరచారు

ఈ సమస్యపై ఇప్పుడు ప్రస్తావించారు కాబట్టి ప్రభుత్వం దీన్ని గుర్తించాలని, సభలో చర్చ జ

## గంటల పంచాంగం

శ్రీఆనందనామ సం. అధికభాద్రపద శు. ఏకాదశి

1974 వ సం ఆగస్టు 28 బుధవారం బుధ : శు. ఏకాదశి : వ. 3.26. పూర్వాషాడ : రా. 10.26. వర్జ్యం ఉ 6.16 కాదు రా 8.04 వరకు.

1974 వ సం. ఆగస్టు 29 గురువారం గురు : శు ద్వాదశి సా. 5.57, ఉత్తరాషాడ: రా. 1.30, వర్జ్యం : ఉ. 7.27 మొదలు 9.16 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

# ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు న వి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీఆనందనామసం. అధికభాద్రపద శు.ఏకాదశి బుధవారం

## నిర్ణయం వాయిదా

—:o:—

చక్కెర పరిశ్రమ గురించి దర్యాప్తు చేసిన సంఘం సభ్యులు అందరూ ఒకే రకం అభిప్రాయం వెలిబుచ్చలేకపోవటంచేత ప్రభుత్వం ఈ పరిశ్రమని జాతీయం చెయ్యటం విషయంలో కొంత వ్యవధి అవసరమని నిర్ణయించింది. దర్యాప్తు సంఘం సభ్యులు కొందరు బాగా నడవని చక్కెరఫిల్లులని మాత్రమే జాతీయం చెయ్యాలన్నారు. మరి కొందరు అన్ని మిల్లులూ జాతీయం కావాలని అన్నారు. భారతదేశంలో ప్రభుత్వ రంగంలో ఉన్న సంస్థల నిర్వహణ ప్రయోగాలు రంగంలో ఉన్న వాటి నిర్వహణలకన్నా మొత్తం మీద బాగా ఉందనటానికి వీలు లేదు ప్రయోగాలు రంగంలోనే బాగా నడవని పంచదార కర్మాగారాలని తీసుకుని ప్రభుత్వం వాటిని చక్కగా నడుపుతుందని ఎదురు చూడటం వాస్తవిక దృష్టిని ప్రదర్శించదు. భారతదేశంలో ప్రభుత్వం అధికారం రోజు రోజుకు అధికం అవుతూ వస్తోంది ఏసంస్థ నిర్వహణ బాగా లేనప్పటికీ ప్రభుత్వం జోక్యం చేసుకుని దానిని మెరుగుపరచటానికి అవకాశం ఉంది.

చక్కెర ఎందరికో ముఖ్యమయిన ఆహార పదార్థాలలో ఒకటి దీని ఉత్పత్తిని రాజకీయ ప్రచారం కోసం వాడుకొనటం అంత వాంఛనీయం కాదు. దర్యాప్తు సంఘం సభ్యులు కొందరి అంచనా ప్రకారం బాగా నడవని ఇరవయి నాలుగు మిల్లులని జాతీయం చేస్తే పరిహారం 7 కోట్ల రూపాయలకన్నా కొంచెం ఎక్కువగా ఉంటుంది. వీటినిఅభివృద్ధి చెయ్యటానికి 18 కోట్ల రూపాయలు పయిన అవుతుంది. మరి కొందరి అంచనాలు వీటికి చాలా భిన్నంగా ఉన్నాయి పరిహారం 74 కోట్ల రూపాయ చిల్లర వుంటుందనీ, అభివృద్ధి ఖర్చు ఇంచుమించు 66 కోట్ల రూపాయ వుంటుందనీ వీరు అంటున్నారు. భారతదేశంలోని చక్కెర మిల్లుల సంఘం వారి అంచనాల ప్రకారం 1250 మెట్రిక్ టన్నుల చెరుకుని ఆడగల కొత్త మిల్లుమీద కనీసం 7 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరం ఒక్కొక్క వర్గం వారి అంచనాలు ఇంత వ్యత్యాసాలు కలిగి ఉండటం ఆశ్చర్యకరంగానే వుంటుంది. "ప్రపంచ విపణి"లో చక్కెర వెల ప్రస్తుతం కిలోగ్రాముకి సుమారు ఒక రూపాయి అరవయి పైసలు వున్నట్లు తెలుస్తోంది. భారత దేశంలో "లెవీ" చక్కెర ఇంతకన్న ఎంతో అధికమయిన ధరకి అమ్ముడు పోతోంది. "స్వేచ్ఛావిపణి" చక్కెర వెలని గురించి వేరే చెప్పనవసరం లేదు. భారతదేశంలో చక్కెర పరిశ్రమ వ్యాపారం సుమారు రు. 1000 కోట్లు వుంటుందని అంచనా; ఇందులో నుంచే ప్రభుత్వానికి రు. 235 కోట్ల దాకా సుంకాలు, పన్నులు చెల్లింపబడుతున్నాయి. ఎగుమతి అయ్యే పంచదార సబ్సిడీని ప్రజలే భరిస్తున్నారు. ఈ ఆహారపదార్థం దేశంలో ఉండేవారందరికీ సరసమయిన ధరలకి లభించటానికి ఏమి చెయ్యాలో అధికారంలో వున్నవారు జాగ్రత్తగా ఆలోచించి చూడటం అవసరం.

# భారత్‌తో చర్చలపట్ల పాక్ ప్రభుత్వ వైఖరి: భుట్టో సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 27: భారత్‌తో చర్చలు నిలిపి వేయడం గురించి, తిరిగి ప్రారంభించడం గురించి తమ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలను పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జుల్ఫికర్‌అలీభుట్టో నిన్న సమర్థించారు.

పాకిస్తాన్ పార్లమెంటు సంయుక్త సమావేశంలో ప్రతిపక్షాలు చేసిన విమర్శకు ఆయన సమాధానమిస్తూ యుద్ధాలు చేయడంలో తప్పేమీ లేదన్నారు నియత్నాం, పశ్చిమాసియా, సైప్రస్‌లపై చర్చలు వాయిదా పడడాన్ని భగ్నం కావడాన్ని ఆయన ఉటంకించారు. భారత దేశంలో పాకిస్తాన్‌కు వున్న సమస్యలను సిమ్లా ఒప్పందం ప్రకారం పరిష్కరించుకోవడం జరుగుతోందని ఆయన అన్నారు.

దేశంలో అత్యవసర పరిస్థితి అమలు కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించే అధికార తీర్మానాన్ని పాకిస్తాన్ పార్లమెంటు సంయుక్త సమావేశాల నిన్న ఆమోదించింది. తీర్మానం ఆమోదం సమయంలో ప్రతిపక్ష సభ్యుల సభలో కేకలు. అంతకు ముందు తమ నాయకుడు ఖాన్ అబ్దుల్‌వలీఖాన్ లీడ్ మయిన ఆప్షన్ పక్షాల ప్రతిపక్ష సభ్యుల సభనుంచి నిష్క్రమించారు.

దేశంలోని సమస్యలను ప్రభుత్వమే తెచ్చి పెట్టినదన్న వలీఖాన్ ఆరోపణలను శ్రీ భుట్టో ఖండించారు నిజానికి ప్రతిపక్షమే ఈ సమస్యలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. బలూచిస్తాన్‌లో మిలిటరీ ప్రభుత్వం ఏర్పరచడం వారికిలేని పరిస్థితులను శ్రీ భుట్టో వివరించి పాకిస్తాన్ సైనికులు, స్థానికులకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆ ప్రాంతంలో ఆర్మీ పార్టీ ప్రవేశించినదని ఆరోపించారు. పెషావర్‌లో బాంబులు, చేతి బాంబులు పేలిన ఘటనకు అధికార పార్టీ బాధ్యత వహించాలని, ఆ విధంగానే రాష్ట్రపతి ఎన్నికలు, ప్రజలకు గిరిజన గుర్తింపు కార్డుల పంపిణీలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. బలూచిస్తాన్‌లో నిరుద్యోగం పెరిగిందని ఆయన అన్నారు. ప్రతిపక్ష నాయకులయిన అబ్దుల్ వలీఖాన్ ఎ అజ్మల్ ఖట్టక్ రెండు సంవత్సరాల క్రితమే పాకిస్తాన్ నుంచి వెళ్ళి పోయి కాబూల్‌లో స్థిరపడ్డారు.)

ప్రపంచంలో ఒక్క ఆఫ్ఘనిస్తాన్‌లో మినహా మిగతా అన్ని దేశాలతో పాకిస్తాన్‌కు సత్సంబంధాలు వున్నాయని శ్రీ భుట్టో చెప్పారు.

—:o:—

## శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సమస్య

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, ఆగస్టు 27 : ఆరుసూత్రాల పథకం క్రింద వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పథకాలు రూపొందించేటందుకు క్రితం అదివారం నాడు ఇక్కడ డివిజనల్ ఆఫీసర్ల, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ మునిరెంకటప్ప మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి పథకాలు ఉత్పత్తిని పెంపొందించడానికి రోడ్డుడేవిగా ఉండాలని అని ఉత్పాదకరంగంలోని మైనర్ ఇరిగేషన్ గ్రామీణ విద్యుద్దీకరణ, వ్యవసాయం, పశుపోషణ మంచి పిడి సరఫరా, పాడిపరిశ్రమ మత్స్య పరిశ్రమ మొదలైన వాటికి చెందినవిగా ఉండాలని, ఈ పథకాలని 76 మార్చిలోగా పూర్తి చేయాలని చెప్పారు.

జిల్లాలో కొత్త యిళ్ల నిర్మాణానికి అవకాశం లేదన్నారు. అయితే, కరువుప్రాంతంలో ఉంటే, కరువుప్రాంతంలో వేసిన రోడ్లపోలికి బదులుగ వంటి వాటిని—బాగుచేయించడం అవసరమని ఛి కోస్తా ప్రాంతానికి ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ ప్రతిబ్లాక్‌లోనూ లాభసాటిగా ఉండి, విద్యుత్‌సౌకర్యం వగైరాలేకపోగా అందించడానికి వీలైన జడు గ్రామాలను ఎన్నిక చేయాలని ఆయన సూచించారు.

అంతర్రాష్ట్రప్రభుత్వం సహకరించడంవలన అభివృద్ధి బుణం గురించి ప్రస్తావించి తమ బిల్లులు నిర్ణయించిన పోలా మేలకు బుణం చెల్లించబడుతున్నా ఆఫీసర్లు జిల్లా నందన లేకుండా కృషి చేయాలన్నారు.

# చెరుకుపంట - ప్రభుత్వం వైఖరి

పుట్టగుంట శివరామకృష్ణారావు

భారతదేశం వాణిజ్య పంటలలో చెరుకు పైరుదే ప్రధానస్థానం. బెల్లం, పంచదారల ద్వారా దేశంలోనే ప్రజల అవసరాలని తీర్చటమేకాక, చెరుకుపంట ద్వారా కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం లభిస్తోంది. ఈ సంవత్సరం పంచదార ఎగుమతి వలన రు. 250 కోట్లు రాబడుతుని అంచనా వెయ్యబడింది.

ఈ పంట ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఒక ఎకరానికి వచ్చే ఎక్సయిజు సుంకం రైతుకి ఒక ఎకరానికి వచ్చే నికరాదాయంకన్నా ఎక్కువగా ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరం 3.25 లక్షల ఎకరాలలో చెరుకు పండిస్తున్నారు. 1973—74 సీజనులో రాష్ట్రంలోని 20 పంచదార కర్మాగారాలూ 29.77 లక్షల టన్నుల చెరుకుని ఆడాయి' దీనంతటి వలనా రాష్ట్ర ప్రభుత్వానికి రు. 2.98 కోట్లు కొనుగోలు పన్నుకిందా, కేంద్ర ప్రభుత్వానికి రు. 17 కోట్లు ఎక్సయిజు సుంకంకింద వచ్చింది.

చెరుకుపండుకి నీటి పారుదల, మురుగు నీటి వసతులు, నత్రజని చాలా ముఖ్యమయినవి. ప్రస్తుతం ఇవి ఏవీ రైతులకి పూర్తిగా అందుబాటులో లేవు. డెల్టా ప్రాంతాలలో మే, జూన్ మాసాలలో సుమారు 50 రోజుల దాకా కాలువలు మరమ్మత్తుకోసం మూసివేస్తారు. ఆ కాలంలో వర్షాలు కూడా అరుదు. గొట్టం బావులలోనుంచి నీరు తోడబూనికి కరెంటు కరువు అడ్డం వస్తోంది. ఆగస్టు, అక్టోబరు నెలలో కురిసే నీరు పొలాలలో నిలిచి తోటలు ఎదగటం ఆగిపోతున్నాయి. మురుగు నీటికోసం ఆదనపు శిస్తు వసూలు చేస్తున్నారు. కాని దానివలన రైతులకి ప్రయోజనం కలుగటం లేదు.

వ్యవసాయశాఖవారు ఎకరానికి సగటున 90 కిలోల నత్రజని అవసరం అని సిఫారసు చేశారు. ప్రభుత్వంవారు ఎకరానికి 32 కిలోలు మాత్రమే సరఫరా చేస్తున్నారు. వేరుశనగపండి వాడాలంటే, ఒకటిన్నర టన్ను పిండి సుమారు రు. 1600 అవుతోంది. తక్కువ పిండివేస్తే 20 టన్నులకి మించి పండటం లేదు.

ఇప్పుడు ఎకరానికి ఖర్చు రు. 2800 నుంచి రు. 3000 దాకా అవుతోంది. ఎకరానికి సగటు దిగుబడి 30 టన్నులు ఉన్నప్పుడు గిట్టుబాటు కావటంలేదు.

ఈ సందర్భంలో ప్రభుత్వంవారు చెయ్యవలసినది:

1. చెరుకు ధర క్వింటాలుకి కనీసం రు. 15 ఉండేట్లు చూడాలి.
2. ఎకరానికి 90 కిలోల నత్రజనిని ఇచ్చే రసాయనికపు ఎరువుల సరఫరా అయ్యేట్లు చూడాలి.
3. చేనులో కూడా నీటి పారుదల ఉండేట్లు సత్వర చర్యలు తీసుకోవాలి.
4. మురుగు కాలువల సౌకర్యాలు వెంటనే చిన్న కాలువలకి విస్తరింపచెయ్యాలి.
5. వ్యవసాయానికి కరెంటు కోత ఉండకుండా చూడాలి.

పయిన చెప్పినట్లు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనకపోయినట్లయితే రైతులు చెరుకు పండించటం తగ్గించి వెయ్యవచ్చు. దీనివలన పంచదార ఉత్పత్తి, ఎగుమతులు తగ్గిపోవచ్చు.

# సైప్రస్‌పై రష్యా ప్రతిపాదన ఉపయుక్తం కాదు: అమెరికా ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 27: సైప్రస్ సమస్యపై అంతర్జాతీయ సమావేశం జరుగాలని సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనను అమెరికా నిన్న తిరస్కరిస్తూ కొన్ని షరతులు పెట్టింది. మరో అంతర్జాతీయ వేదికను ఏర్పాటు చేయడంవల్ల ఉపయోగం లేదని అమెరికా ప్రకటించింది.

అయితే వివాదంలో ప్రధాన కక్షిదారులయిన సైప్రస్‌లోని గ్రీక్, టర్కిష్ సంతతి ప్రతినిధులకు, సైప్రస్ స్వాతంత్ర్యానికి పూచీదారులయిన బ్రిటన్, గ్రీక్, టర్కీ ప్రభుత్వాలకు రష్యాప్రతిపాదన ఆమోదకరమేనని తేలినట్లయితే ఆ ప్రతిపాదనను అనుకూలమయినదేతో అమెరికా ప్రభుత్వం పరిశీలించవచ్చునని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి శ్రీ రాబర్ట్ ఆండర్‌సన్ పేర్కొన్నారు.

ఇదిలా వుండగా రష్యా ప్రతిపాదనను తాము ఆమోదించినట్లు గ్రీక్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

### టర్కీ నాయకులతో వాల్డ్‌హీమ్ చర్చలు

అంకారా, ఆగస్టు 27: సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వాల్డ్‌హీమ్ నిన్న రాత్రి ఇక్కడ టర్కీ ప్రభుత్వ నాయకులతో సుదీర్ఘమయిన చర్చలు జరిపారు. సైప్రస్ శాంతి చర్చలు పునఃప్రారంభం కావచ్చునన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కూడా ప్రతిష్టంభన నుంచి బయటపడడానికి ప్రయత్నిస్తున్నారనిఆయన విలేఖరులతో చెప్పారు.

### డెన్‌క్టాష్ హెచ్చరిక

నికోసియా, ఆగస్టు 27: సైప్రస్ సంక్షోభం గురించి గ్రీస్ కనుక సమితి సర్వప్రతినిధి సభకు నివేదించినట్లయితే తాను స్వతంత్ర టర్కిష్ సైప్రస్ రిపబ్లిక్‌ను ఏర్పాటు చేయగలనని టర్కిష్ డెన్‌క్టాష్ నిన్న ఇక్కడ హెచ్చరించారు.

గ్రీకు సంతతి వారు గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించినట్లయితే టర్కీ సంతతివారు యూత్ సైప్రస్ దీవిని ఆక్రమించుకోడానికి ప్రయత్నించవచ్చునని కూడా ఆయన స్పష్టం చేశారు. సమితి ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హీమ్‌తో" చర్చల అనంతరం శ్రీ డెన్‌క్టాష్ విలేఖరులతో మాట్లాడారు.

సైప్రస్ తాత్కాలిక అధ్యక్షుడు గ్లాఫ్కోస్ క్లెరైడిస్ కూడా విలేఖరులతో మాట్లాడుతూ సైప్రస్ దీవి విభజన మినహా మరే యితర రాజకీయ పరిష్కార మార్గం గురించి అయినా చర్చలు జరుపడానికి తాను సిద్ధమే నన్నారు.

### మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి

హైదరాబాద్, ఆగస్టు 27 : మహిళా శిశుసంక్షేమ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి ఈ నెల 28న కారులో కర్నూలు వెడతారు. అక్కడ నుండి అనంతపురం వెడతారు. మరురోజున అక్కడ పి. జి. సెంటర్ ఉత్సవంలో పాల్గొంటారు. ఆగస్టు 30 న యిక్కడకు తిరిగి వస్తారు.

# బాలకాండ

యామిజాల పద్మనాభ స్వామి

1వ సర్గ

బహవో దుర్లభాశ్చైవ
యే త్వయా కీర్తితా గుణాః
మునే! వక్ష్యామ్యహం బుద్ధ్వా
లైర్యుక్త శ్శ్రూయతాంనరః 7

వాల్మీకీ! నీవు కీర్తించిన గుణాలు ఒక్క వ్యక్తిలో యీ లోకములో ఉండవు. ఒక్కొక్కటి ఒక్కొక్కని యందు ఉండవచ్చు. . . . అయితే అంతేనా? అని చింతించకు. ఒక్క వ్యక్తి ఉన్నాడు. ఆ వ్యక్తిని గురించి చెప్తాను విను.

(బుద్ధ్యా— తెలిసి, వక్ష్యామి— చెప్పగలను— నాకు తెలిసినంత చెప్తాను. నా బుద్ధికి అందని దొడ్డ గుణాలు కూడా ఆ మానవుని యందు ఉండవచ్చు— అని అర్థం)

ఇక్ష్వాకు వంశప్రభవో
రామో నామ జనైశ్శ్రుతః
నియతాత్మా మహావీర్యో
ద్యుతిమాన్ ధృతిమాన్ వశీ 8

ఇక్ష్వాకు వంశమునందు పుట్టినవాడు. 'రాముడు' అనే పేరుతో లోకప్రసిద్ధుడైన పురుషుడు ఆయన. నీవు అడిగినవి, అడగనవి కూడా గుణాలన్నీ రాముడుగా మూర్తీభవించాయనుకో. చెప్తున్నాను విను. రాముని సుజన కల్యాణ గుణాభి రాముడు. పవిత్రమూ, సుస్థిరమూ అయిన సంకల్పమూ, శివశక్తిని మించిన పరాక్రమమూ, భువనమోహనమైన ఆకారరేఖా, సర్వకాల సర్వావస్థయందూ తరగని ధైర్యమూ, ఇంద్రియాలను అదుపులో ఉంచుకునే శక్తికల పురుషోత్తముడు.

(ఈ లోకములో ఎన్నో రాజవంశములున్నాయి. ఇవ్వాకు వంశములోనే యీలాటి దివ్య మానవు డెందుకు పుట్టాడు?

ఇక్ష్వాకువు శ్రీమన్నారాయణుని గూర్చి కఠోర నియమాలతో గొప్ప తపస్సు చేశాడు. అతని తపస్సుకు మెచ్చి నారాయణుడు ప్రత్యక్షమై వరము కోరమన్నాడు. నీవు నా వంశములో పుట్టనని సంతతి కోరుకున్నాడు. విష్ణువు సమ్మతించాడు. ఆ వరం మహారాజు సర్వమంగళ గుణుడైన విష్ణువు రాముడునా ఆయన వంశములో దశరథసంతానుడై జనిత రించాడు. కనుక 'ఇక్ష్వాకువంశము'—అని చెప్పవలసి వచ్చింది.)

(స శేషం)

## మాఢూరినమస్య

### దీపాలసమస్య

(10రూ.లుబహుమతిపొందినలేఖ

మాపూరికి కరెంటు వచ్చి రెండు సంవత్సరాలయింది. నేడు దీపాలు లేవు.

గుండారామయ్య బి.ఎస్., లక్ష్మీపురం, జగిత్యాల తాలూకా, కరీంనగరం జిల్లా.

# నేతాజి దర్యాప్తు సంఘం నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : నేతాజీ దర్యాప్తు సంఘంవారి నివేదికను 28వ తేదీన లోకసభ వారికి అందచేస్తామని దేశీయాంగ మంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ చెప్పారు.

నివేదికను ప్రభుత్వం పరిశీలించవలసి ఉంది. అందువల్ల ప్రభుత్వం తీసుకున్న చర్యను ప్రస్తుత సమావేశంలో సభ్యులకు తెలియ జేయడం సాధ్యంకాదు.

నివేదిక యింగ్లీషు నకళ్ళు సమర్పిస్తామని, వర్తమాన సమావేశాలు ముగిసేలోగా హిందీనకళ్ళు తయారు చేయడం సాధ్యంకాదని శ్రీ దీక్షిత్ సభాపతికి వ్రాసిన లేఖను ఉపసభాపతి శ్రీ జి. జి. స్వెల్ చదివి వినిపించారు.

# రాష్ట్రపతి. గవర్నర్ల అధికారాలు: సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనం వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27: రాష్ట్రపతి గాని గవర్నరు గాని "రాజ్యాంగ బద్ధమైన లేదా లాంచన ప్రాయమైన"రాజ్యాధినేత మాత్రమే. రాజ్యాంగం దత్తం చేసిన అధికారాలను ఆయన, తన విచక్షణను ఉపయోగించి వ్యవహరించవలసిన కొన్ని రంగాలలో మినహా మిగతా అన్ని సందర్భాలలోను మంత్రిమండలి సహాయ, సలహాలపై చెలాయించవలసి ఉంటుంది. ఏడుగురు న్యాయమూర్తులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలోని ఐదుగురు న్యాయమూర్తులు— ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే, న్యాయమూర్తులు శ్రీయుతులు డి. జి. పాలేకర్, కె. కె. మాథ్యూ, వై. వి. చంద్రచూడ్. ఎ. అలగిరిస్వామి— గత శుక్రవారంనాడు అందజేసిన తీర్పులో ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రత్యేక ధర్మాసనంలోని మిగతా ఇద్దరు న్యాయమూర్తులు శ్రీయుతులు వి. ఆర్. కృష్ణ అయ్యర్, పి. ఎన్. భగవతి విడిగా మరొక తీర్పు ఇస్తూ ఈ అభిప్రాయంతో ఏకీభవించారు.

పంజాబ్ ప్రభుత్వంచే ఉద్యోగాలనుండి తొలగించబడిన ఇద్దరు ప్రొబేషనర్ జ్యుడిషియల్ అధికారులు దాఖలు చేసుకున్న అప్పీల్ దరఖాస్తుల పై ప్రత్యేక ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఆ రాష్ట్ర మంత్రులు గవర్నర్‌కు నివేదించకుండా ఈ ఇద్దరు అధికారులను ఉద్యోగాలనుండి తీసివేశారు. సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనం ఆ అధికారుల అప్పీళ్లను ఆమోదిస్తూ, పంజాబ్ ప్రభుత్వ ఉత్తర్వును కొట్టివేసింది.

రాష్ట్రపతి గాని గవర్నర్ గాని, తమ అధికారాలను లేదా విధులను నిర్వహించేటుకు రాజ్యాంగ రీత్యా "సంతృప్తి" చెందవలసివున్న సందర్భాలలో ఆ "సంతృప్తి" "వ్యక్తిగతంగా" వారు పొందవలసిన సంతృప్తి కాదనీ, కాబినెట్ పద్ధతి ప్రభుత్వ వ్యవస్థలో రాజ్యాంగపరంగా వారికి కలుగవలసిన సంతృప్తి అనీ ఐదుగురు న్యాయమూర్తులు భావించారు. అనగా రాష్ట్రపతి, లేదా గవర్నరు సాధారణంగా తమ అధికారాలను, విధులను ఎవరి సహాయ, సలహాలతో నిర్వహిస్తారో ఆ మంత్రిమండలికి సంతృప్తి కలగాలన్న మాట.

"రాజ్యాంగంలోని 77(3), 166 (3) అధిక రణాల క్రింద ఒక మంత్రి లేదా అధికారి ఒక నిర్ణయం చేసినప్పుడు అది రాష్ట్రపతి లేదా గవర్నర్ నిర్ణయం అవుతుంది" అని న్యాయమూర్తులు తెల్పారు.

"రాష్ట్రపతి, గవర్నరు కూడా, మంత్రిమండలి సహాయ, సలహాల పై కార్యనిర్వహణాధికారాలను ఉపయోగించుకుని చర్య తీసుకోవలసి ఉంటుందే గాని, మంత్రిమండలి సహాయ, సలహాలతో నిమిత్తం లేకుండా గాని, మంత్రిమండలి సహాయ, సలహాలకు వ్యతిరేకంగానైనా, రాజ్యాంగాన్ని అనుసరించి వ్యక్తిగతంగా చర్య తీసుకునే వీలు లేదు. గవర్నర్‌కు విచక్షణాధికారాలు ఉన్న సందర్భాలలో అయన తనకు యుక్తమని తోచిన విధంగా వ్యవహరిస్తారు. ఆ విచక్షణాధికారాన్ని ఆయన మంత్రిమండలితో సామరస్య పూర్వకంగా చెలాయిస్తారు" అని న్యాయమూర్తులు వివరించారు.

బ్రిటిష్ పార్లమెంటరీ వ్యవస్థలో రాజుకు ఉన్నటువంటి అధికారాలే రాష్ట్రపతికి, గవర్నర్‌కు ఉన్నప్పన్న తన అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు పునరుద్ఘాటించింది.

రాష్ట్రపతిగాని, గవర్నర్ గాని తమ కార్య నిర్వహణాధికారాలను వ్యక్తిగతంగా తమకు తాము నిర్వహించే వీలులేదని కూడా న్యాయమూర్తులు తెల్పారు.

—:o:—

పాండుచేరి, ఆగస్టు 27: ధరల పెరుగుదలను ప్రభుత్వం నివారించనందుకు నిరసనగా అన్నా డి. ఎం. కె. వారు ప్రభుత్వ కార్యాలయాల ముందు మూడు రోజుల నిరాహార దీక్షలు ప్రారంభించారు.

# శ్రీకాకుళం జిల్లాలో వర్షాభావం

శ్రీకాకుళం, ఆగస్టు 27 : శ్రీయుతులు గౌతులచ్చన్న, సిమ్మా జగన్నాథం, పైలాసుబ్బారావు, బెందలం రామమూర్తినాయుడు, బి. నారాయణస్వామి, వై. కృష్ణారావు, బోడబసవరాజు మరి 20 మంది శ్రీకాకుళంజిల్లా కలెక్టర్‌ను కలుసుకున్నారు. జిల్లాను క్షామ ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. వచ్చే నెలలో వర్షాలు కురుస్తాయని ఆశిస్తున్నామని కలెక్టరు చెప్పారు. వివిధ పథకాల కింద రు70లక్షలగ్రాంటు కలదని,దానిని ఖర్చుచేసామని ఆయన అన్నారు.

మొలక ఎండి పోయిందని, వచ్చే నెలలో వర్షాలు కురుసినా ప్రయోజనంలేదని కలెక్టరుకు వివరించడం జరిగింది. పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరించి జిల్లాలో నడోయు కార్యక్రమాలకు రెండ. కోట్ల రూపాయల గ్రాంటు పొందవలసిందిగా ప్రతినిధి వర్గంవారు కోరారు. వ్యవసాయ కూలీలకుఉపాధి చూపించాలన్నారు.

# బంగ్లాదేశ్‌కు రైలు పెట్టెల ఎగుమతి

ఢాకా, ఆగస్టు 25 : బంగ్లాదేశ్ రైల్వేలకు భారత్ 50 బ్రాడ్‌గేజి ప్యాసింజర్ బోగీలను, రు. 25 లక్షల విలువగల విడిభాగాలను సరఫరా చేస్తుంది. బ్రాడ్‌గేజి బోగీల వెల రు. 420 లక్షలు.

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య వీటి సరఫరాపై గత బుధవారంనాడుఒప్పందంకుదిరింది.

బంగ్లాదేశ్‌కు పంపే రైలు పెట్టెలు బెంగుళూరు ఫ్యాక్టరీలో తయారు చేయబడతాయి. ఈ ఫ్యాక్టరీలో బంగ్లాదేశ్‌కు చెందిన ఆరుగురు సాంకేతిక నిపుణులు శిక్షణ పొందుతారు.

## వెండి, బంగారం ధరలు

ఆగస్టు 27

| | | |
|---|---|---|
| బొంబాయి మార్కెట్ | | |
| వెండి రెడి | రు. | 1098 00 |
| బంగారం | రు. | 500—00 |
| కలకత్తా మార్కెట్ | | |
| వెండి రెడి | రు. | 1080—00 |
| హైదరాబాద్ మార్కెట్ | | |
| వెండి 1 కిలో | రు. | 1100—00 |
| „ 10 గ్రాములు | రు. | 11—25 |

# కృష్ణా జలాలపై ట్రిబ్యునల్ నివేదిక: ప్రచురించరాదని కేంద్రానికి కర్నాటక విజ్ఞప్తి

బెంగుళూరు, ఆగస్టు 27: కృష్ణాజలాల వివాదం గురించి ట్రిబ్యునల్ సమర్పించిన "పక్షపాతంతో కూడిన అన్యాయమయిన" నివేదికను గెజిట్‌లో ప్రకటించవద్దని కర్నాటక శాసనసభలో నిన్న ఏకగ్రీవంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుడు సంస్థా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామకృష్ణహెగ్డే ప్రతిపాదించారు. భారత ప్రభుత్వం తీసుకున్న రాజకీయ మయిన నిర్ణయాలపై శ్రీ హెగ్డే కోరారు. "నివేదిక గెజిట్ ప్రకటన కాకుండా చూడగలిగితే మీరు చివ్రలో గొప్పవ్యక్తిగా పేర్కొనబడతారు." అని శ్రీ హెగ్డే ముఖ్యమంత్రి శ్రీ అరసును ఉద్దేశించి అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఒత్తిడి ఒక్కటే సూర్యుడిని అడుగ వె స్సి లు. నివేదిక గెజిట్‌లో ప్రకటించబడి, రాష్ట్ర ప్రభుత్వానికి అప్పీలు హక్కు లేకుండా పోయినట్లయితే రాష్ట్రానికి శాశ్వతంగా అన్యాయం జరిగిపోతుందని అయన అన్నారు.

తొలుత ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు మాట్లాడుతూ ట్రిబ్యునల్ నివేదిక "పక్షపాత అన్యాయం"లో కూడినదిగా వున్నదన్నారు. ఇందుకు రాజకీయమయిన దురుద్దేశాలను తాను అంటగట్టదలచుకోలేదని అయన చెప్పారు.

జలప్రమాణం సమస్య గురించి పరిశీలించేటకు ఒక సంస్థాన్ని నియమించే పక్షంలో కేంద్రానికి శ్రీ హెగ్డే కోరారు. "నివేదిక గెజిట్ ప్రకటన కాకుండా చూడగలిగితే మీరు చివ్రలో గొప్పవ్యక్తిగా పేర్కొనబడతారు." అని శ్రీ హెగ్డే ముఖ్యమంత్రి శ్రీ అరసును ఉద్దేశించి అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఒత్తిడి ఒక్కటే సూర్యుడిని అడుగ వె స్సి లు. నివేదిక గెజిట్‌లో ప్రకటించబడి, రాష్ట్ర ప్రభుత్వానికి అప్పీలు హక్కు లేకుండా పోయినట్లయితే రాష్ట్రానికి శాశ్వతంగా అన్యాయం జరిగిపోతుందని అయన అన్నారు.

తొలుత ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు మాట్లాడుతూ ట్రిబ్యునల్ నివేదిక "పక్షపాత అన్యాయం"లో కూడినదిగా వున్నదన్నారు. ఇందుకు రాజకీయమయిన దురుద్దేశాలను తాను అంటగట్టదలచుకోలేదని అయన చెప్పారు.

జలప్రమాణం సమస్య గురించి పరిశీలించేటకు ఒక సంస్థాన్ని నియమించే పక్షంలో కేంద్రానికి శ్రీ హెగ్డే కోరారు. "నివేదిక గెజిట్ ప్రకటన కాకుండా చూడగలిగితే మీరు చివ్రలో గొప్పవ్యక్తిగా పేర్కొనబడతారు." అని శ్రీ హెగ్డే ముఖ్యమంత్రి శ్రీ అరసును ఉద్దేశించి అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఒత్తిడి ఒక్కటే సూర్యుడిని అడుగ వె స్సి లు. నివేదిక గెజిట్‌లో ప్రకటించబడి, రాష్ట్ర ప్రభుత్వానికి అప్పీలు హక్కు లేకుండా పోయినట్లయితే రాష్ట్రానికి శాశ్వతంగా అన్యాయం జరిగిపోతుందని అయన అన్నారు.

# దేశంలో ఉష్ణగుండాలనుంచి విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : భూమిలోని ధర్మల్ విద్యుత్తు, తరంగ, సౌర, వాయుశక్తులు వంటి సాంప్రదాయకంగా వాడుకలో లేని విద్యుచ్ఛక్తి వనరులను అభివృద్ధి

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
## ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఉస్మానియా మెడికల్ కాలేజి,
### రెసిడెన్సీ: హైదరాబాదు-500001.

నం. 10039 D2/74 — తేది 21—8—74

### నోటిఫికేషన్

1974—75 విద్యా సంవత్సరమునందు ఉస్మానియా యూనివర్సిటీనందలి హైకోర్టు లా మెడిసిన్‌నందుగల యీ క్రింది పోస్టుగ్రాడ్యుయేట్‌కోర్సునందు ప్రవేశము పొందుటకై తేది 23—5—74 నాడు లోగడ జారీచేయబడిన నోటిఫికేషన్ రద్దుచేస్తూ యిప్పుడు యీ ప్రకటన జారీచేయబడినది.

1. స్థానికఅభ్యర్థులు, తేది 23—7—1974 న ప్రెస్‌నోట్‌నందు ఉస్మానియా యూనివర్సిటీచే జారీచేయబడిన నోటిఫికేషన్‌నందు వివరింపబడిన ప్రకారము యీ పోస్టు గ్రాడ్యుయేట్‌కోర్సులందు ప్రవేశము పొందుటకై దరఖాస్తు చేయుటకు అర్హులు.

ఉస్మానియా యూనివర్సిటీనందు మరియు (రాష్ట్ర ప్రభుత్వము అధీనములో యుండుచూ రాష్ట్ర వ్యాప్తముగాయుండుచూవున్న యూనివర్సిటీ లేక రాష్ట్ర వ్యాప్తముగా వుంటున్న విద్యా సంస్థయందుండుతున్న) యువర ఏ విద్యాసంస్థ యందునగాని ప్రవేశము పొందుటకు నాను యీ రాష్ట్రముపందలి అదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్, నెల్లూర్, నల్గొండ, నిజామాబాద్ మరియు వరంగల్ జిల్లాలు చేరియున్న భాగము స్థానిక అభ్యర్థులు భావింపబడును.

స్థానిక అభ్యర్థులు: ఈ క్రింద వివరింపబడిన స్థానిక ప్రాంతము నందుసరించి ఏ కోర్సు నందైన ప్రవేశము పొందగోరు అభ్యర్థి స్థానిక అభ్యర్థిగా భావింపబడును.

(ఎ) అభ్యర్థి తన ఎఱుకు విద్యా సం.మునకు ముందు వెనుకగా నాలుగు విద్యా సంవత్సరముల కాలమంతయేగాక తక్కువకాకుండా పైన తెలిపిబట్టి స్థానిక ప్రాంతములో విద్యా సంస్థ లేక విద్యా సంస్థలందు చదివియున్నయెడల లేక అవసరమును బట్టి, అర్హతనిచ్చు తగిన పరీక్ష యందు ప్రథమదఫా హాజరైయున్న యెడల లేక

(బి) అభ్యర్థి తన ఆఖరు విద్యా సం.మునకు ముందు వెనుకగా నాలుగు యేండ్లు పూర్తిగా లేక పాక్షికముగా చదివియున్నను లేక అవసరమునుబట్టి, తగిన అర్హతనిచ్చు పరీక్షకు తాను ఎట్టి విద్యా సంస్థయందు చదవకుండా ప్రథమదఫా హాజరైనను, అవసరమును బట్టి తాను అర్హతనిచ్చు పరీక్షకు ప్రథమదఫా హాజరగుటకు ముందు నాలుగు యేండ్ల కంటే తక్కువకాని కాలము స్థానిక ప్రాంతమునందు నివసించి యున్నను.

2 రిజర్వేషన్‌లు: ఉస్మానియా యూనివర్సిటీచే బోధింపబడు హెల్త్ ఆఫ్ మెడిసిన్‌నందు ప్రతి పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సునందు ప్రవేశములలో 85% సీట్లు స్థానిక అభ్యర్థులకై కేటాయింపబడును. (బి) ఉస్మానియా యూనివర్సిటీచే బోధింపబడు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులందు ఒక్కొక్కదానిలో స్థానిక అభ్యర్థులైన షెడ్యూల్ కులముల వారికి 14%, షెడ్యూల్ తెగలవారికి 4% సీట్లు, అభింపబడును.

గమనిక స్థానిక తెలుపబడిన 2 (బి) ప్రకారము రిజర్వు చేయబడిన సీట్లలో భర్తీకాకుండ నిలిచిపోయిన సీట్లు బహిరంగ విధానమున యితర అభ్యర్థులచే భర్తీ చేయబడును.

3 (ఎ) తేది 15—7—1974 న లేక అంతకు ముందుగా యిదివరకే దరఖాస్తు చేసియున్న అభ్యర్థులు మరల దరఖాస్తు చేయవసరం లేదు. అయితే యిట్టివారు తామ స్థానిక అభ్యర్థులమనియు లేక షెడ్యూల్ కులము, తెగలవారమనియు తెలుపుచూ తమ క్లెయిమునకు ఆధారముగా, ప్రిన్సిపాల్ ఉస్మానియా మెడికల్ కాలేజీవారి ఆఫీసునందు వునికి ముగా లభించు నిర్ణితపు ప్రోఫార్మలో సర్టిఫికేట్లు దాఖలు చేయవలెను.

గమనిక ఇట్టి సర్టిఫికేట్లు దాఖలు చేయునపుడు అభ్యర్థులు తాము ఏ కోర్సునకుదరఖాస్తు చేసియున్నదియు మరియు ఆఫీసువారిచే జారీచేయబడిన రసీదునులేక అవసరమైనచో దరఖాస్తు నెంబరు తెలుపుకొనవలెను. అట్లు తెలుపుకొనని సర్టిఫికేట్లు అంగీకరింపబడవు

(బి) తేది 1—7—1974 నాటికి లేక అంతకుముందుగా (భారత రాష్ట్ర పతి ఆర్డరు అమలుచేయుండిన తేదీ) పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులకు దరఖాస్తు చేయుటకు అర్హులైనట్టి అభ్యర్థులు వారు యిదివరకు దరఖాస్తు చేయుకున్నచో యిప్పుడు చేయవచ్చును.

(I) యిందుకు సంబంధించిన నిర్ణీత దరఖాస్తు ఫారములు ప్రిన్సిపాల్, ఉస్మానియా మెడికల్‌కాలేజి వారి కార్యాలయమున కౌంటర్ వద్ద ఒక్కొక్క ఫారమునకు లెఖ్ఖముగా రెండు రూపాయలు చెల్లించినగాని లేక ఎం. ఒ. ద్వారా రెండు రూపాయల విలువ గల పోస్టేజి మరియు స్వంత అడ్రసుగల కవరు పంపియు తేది 24—8—74 నుండి 7—9—1974 వరకు పని దినములలో ఏవైన పొందవచ్చును.

(II) భర్తచేసిన దరఖాస్తు ఫారములతోకూడా అవసరమైన సర్టిఫికేట్లు, మరియు డాక్యుమెంట్లతోను రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన చలానాలతోను ఈ క్రింది సంతకముదారు ఆఫీసునకు 7—9—1974నకు సా. 5 గం.లకు లేక అంతకుముందుగా తప్పక చేరునట్లు పంపుకొనవలెను అవసరమైన డాక్యుమెంట్లు లేకుండా సమగ్రమైన వివరములు లేకుండా పంపబడిన దరఖాస్తులను, మరియు గడువు తేదీ దాటిన తరువాత దాఖలైన దరఖాస్తులను తక్షణం నిరాకరింపబడును పోస్టీలు ఆలస్యములు గణనకురావు. యే అభ్యర్థినిగాని దరఖాస్తు ఫారములు పొందకున్నయెడల లేక అసంపూర్తిగాను సక్రమముగాను అడ్రసు వ్రాయనందువల్ల కలుగు పోస్టులు ఆలస్యములకు లేక తన ఆఫీసులోలేని యితర కారణములకు ఈ క్రింది సంతకము దారు ఎట్టి బాధ్యత వహించరు.

(III) రిజిస్ట్రేషన్ ఫీజు

ఎ) గవర్నమెంటు రిజిస్ట్రేషన్‌ఫీజుక్రింద రు 5 లను చలానాద్వారా స్టేటు బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ స్టేట్ గవర్నమెంటు ఖజానాలో యీ క్రింది ఖాతాకు జమకట్టి, పొందిన చలానా దరఖాసుతో కూడా జతపర్చవలెను

Major Head : 080 – Medical Sub Head : A. Allopathy
Minor Head : Tution and other fee for Medical Education-Osmania Medical College, Hyd.

బి) యూనివర్సిటీ రిజిస్ట్రేషన్‌ఫీజు క్రింద రు 5 లను యూనివర్సిటీ చలానా ఫారము "ఎ" ద్వారా, ఉస్మానియా యూనివర్సిటీనుండి పొంది— యూనివర్సిటీ అకౌంటు పద్దుల చేయు హైదరాబాద్ స్టేటు బ్యాంకుయొక్క యే బ్రాంచిలోనైనా జమకట్టి, పొందిన చలానా దరఖాసుతో కూడా జతపర్చవలెను

గమనిక. ఈ విధమైన బ్యాంకింగు ఏర్పాటులు లేకుండావుండే చెలువలి ప్రాంతపు అభ్యర్థులు యీ సొమ్మును ఎం ఒ ద్వారా ప్రిన్సిపాల్, ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్ వారి పేరునకు మరియు రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్‌వారి పేరునకు విడివిడిగా పంపుకొనవలెను. ఎం ఒ రశీదులు దరఖాస్తు ఫారములకు జతపర్చవలెను (ప్రతి దరఖాస్తులో కూడా రు 5 చెల్లించి పొందిన రెండు వేరువేరు చలానాలుగాని లేక రెండు వేరు వేరు ఎం ఒ రశీదులుగాని జతపర్చి పంపవలెను)

(IV) సర్వీసునందున్న అభ్యర్థులు, తమ దరఖాస్తు అభ్యర్థనలను, తమ డిపార్టుమెంటుల ఆధిపతులద్వారా పంపవలెను ఆయితే వారి డిపార్టుమెంట్లుయొక్క ప్రధానాధికారులగండి వారి ఒరిజినల్ దరఖాస్తులు అందుకొనబడిన తరువాతనే సదరు అభ్యర్థులు యెన్నుకొనబడు విషయము ఆలోచింపబడును

4 ప్రవేశములు ఖచ్చితముగా మెరిట్ క్రమమునకునుసరించి యివ్వబడును

### 3 యేండ్ల కాలపరిమితిగల డిగ్రీ కోర్సులు

| | | | |
|---|---|---|---|
| 1 | ఎం డి (జనరల్ మెడిసిన్) | 2. | ఎం.డి. (అబ్‌స్ట్రిట్రిక్స్ గైనకాలజీ) |
| 3 | ఎం డి (పీడియాలజీ) | 4. | ఎం.డి. (బయోకెమిస్ట్రీ) |
| 5 | ఎం డి (ఫార్మకాలజీ) | 6. | ఎం.డి. (అనీస్థీసియాలజీ) |
| 7 | ఎం డి (పాథాలజీ) | 8. | ఎం.డి. (ఫారన్‌సిక్ మెడిసిన్) |
| 9 | ఎం డి (రేడియోడైయాగ్నసిస్) | 10. | ఎం.డి. (రేడియో తెరపి) |
| 11 | ఎం డి (సైకియాట్రీ) | 12. | ఎం.డి. (పీడియాట్రిక్స్) |
| 13. | ఎం.ఎస్. (అనాటమి) | 14. | ఎం.ఎస్. జనరల్ సర్జరీ |
| 15. | ఎం.ఎస్. (ఆప్‌థాల్మాలజీ) | 16. | ఎం.ఎస్. (ఇ ఎన్ టి) |
| 17. | ఎం.ఎస్. (ఆర్తోపీడిక్స్) | | |
| 18. | ఎం ఎస్ (న్యూరోసర్జరీ) | | |

ఇదివరకే ఎం ఎస్ (జనరల్ సర్జరీ) లేక అందుకు సమానమైన అర్హతలుగలవారు మాత్రమే యీ కోర్సుకు దరఖాస్తు చేయుటకు అర్హులు.

### హైయ్యర్ స్పెషాలిటీ—2 యేండ్ల కాలపరిమితి

18 ఎం. ఎస్. (న్యూరోసర్జరీ) ఇదివరకే ఎం ఎస్. (జనరల్ సర్జరీ) లేక అందుకు సమానమైన అర్హతలుగలవారు మాత్రమే యీ కోర్సుకు దరఖాస్తు చేయుటకు అర్హులు.

### డిప్లొమా కోర్సులు (రెండు యేండ్ల కాలపరిమితి)

| | | | |
|---|---|---|---|
| 1 డి సి పి | 2 డి.సి.హెచ్. | 3 డి.జి.ఒ. | 4 డి.పి. |
| 5. డి.ఎం.ఆర్ | 6. డి. టి. సి. డి. | 7. డి. ఒ. | 8. డి. ఎల్. ఒ. |
| 9. డి.ఎస్.ఎం. | 10. డి. పి. డి. | | |

5. ఆర్మ్‌డ్‌ఫోర్సులందు పనిచేయుచూ మరియు జంట నగరాలైన హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లందు మకాము చేసియున్న మెడికల్ ఆఫీసర్లు కూడా యీ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు దరఖాస్తులు చేయవచ్చు. అయితే వారు తమ కోర్సు పూర్తియగు వరకు యీ జంటనగరాల నుండి వెలుపలి ప్రాంతములకు తరలింపబడరను సర్టిఫికేటును తమ కమాండింగ్ ఆఫీసర్ల నుండి పొంది, దాఖలు చేయవలెను. మరియు వారి దరఖాస్తులను ఇందుకు కావలసిన డాకుమెంట్లన్నింటితో, ఆఫీసరు కమాండింగువారిద్వారా దాఖలుచేయవలెను.

6. ఒక కోర్సుకంటే అధనముగా కోర్సులకు దరఖాస్తుచేయు అభ్యర్థులు ఒక్కొక్క కోర్సుకూ విడివిడిగా దరఖాస్తులు దాఖలు చేయవలెను. అయితే వారు 3 కోర్సులకంటే అధనముగా దరఖాస్తు చేయుటకు మాత్రము అర్హులు గారు.

ప్రిన్సిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.

జి. నరసింగరావు,
చైర్మన్,
పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్‌కమిటీ



ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావు ఈ నెల 20 వ తేదీన జూబిలీ హాలులో సహకారశాఖ అధికార్ల సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. సహకారశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ అధ్యక్షత వహించారు. సహకారశాఖ డైరెక్టర్ శ్రీమతి అన్నే రాజ్యం సమీపాన కూడా శాంతిగా ఉన్నారు.

# సెప్టెంబర్ ఆఖరి వారంలో మంత్రివర్గ విస్తరణ: ఉప ముఖ్యమంత్రి పదవికి స్వస్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27: మంత్రి వర్గవిస్తరణ సెప్టెంబర్ ఆఖరివారంలో జరుగుతుందని, నిన్న ఉదయం తాము ప్రధానిని కలిసికొని ఈ సంగతి ప్రస్తావించినప్పుడు మంత్రివర్గ విస్తరణ జరగవలసే వుంటుందని ఆమె కూడా అన్నారని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న రాత్రి ఢిల్లీ నుంచి నిమోనంలో ఇక్కడికి తిరిగివచ్చిన అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూచెప్పారు.

ఆరుసూత్రాల పథకం ఆమోదించడం జరిగిందికనుక ఉపముఖ్యమంత్రిపదవి వుండవలసిన అవసరంలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

ఇప్పుడున్న మంత్రులలో ఎవరినీ తప్పిస్తున్నారా అని అడుగగా "ఆ విధంగా జరగదు" అన్నారు. మంత్రులను కొత్తవారిని తీసుకొనడమే జరుగుతుందన్నారు. వివరాలను గురించి తాము సెప్టెంబరు 10వ తేదీన ఢిల్లీవెళ్ళినప్పుడు అధిష్ఠానవర్గంతో చర్చించగలమన్నారు.

స్త్రీలకు, వెనుకబడినవర్గాలకు ప్రత్యేకతను చూపుతామని యిదివరలో చెప్పారు గదా అని గుర్తుచేయగా ఏ వాగ్దానాలుచేసి పుంటే వాటిని అమలు చేస్తామని ముఖ్య మంత్రి అన్నారు.

శాసనసభకు చెందిన సభ్యులనుండి మాత్రమే కొత్తమంత్రులను తీసుకోగలమని కూడా శ్రీ వెంగళరావు స్పష్టంచేశారు.

నాగార్జునసాగర్‌కు ఈ ఏడాదికి రు. 10 కోట్లరూపాయలు సహాయం చేయవలసి వుంటుందని ప్రధానికి, ప్రణాళికా మంత్రికి, ఆర్థికమంత్రికి తెలిపామని, వారు సానుభూతితో ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు 1, 2 రోజులు అక్కడవుండి జిల్లా కాంగ్రెస్‌సంఘాల ఏర్పాటు విషయం తెలిసికొనగలరని ముఖ్య మంత్రి వెల్లడించారు. ఆంధ్రనుంచి పెద్ద సంఖ్యలో ఢిల్లీకి రావడంపై అక్కడివారు ఏమనుకుంటున్నారని అడుగగా, ఆ స్థేమందిని తాము చూడలేదనీ, 15,16 మంది మాత్రమే తమకు కనిపించారనీ ముఖ్యమంత్రి చెప్పారు.

ఢిల్లీనుంచి ఆంధ్రపత్రిక ప్రతినిధి ఇలా తెలియజేస్తున్నారు: 16 మంది మంత్రులతో కూడిన ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ విస్తరణ సెప్టెంబరు నెలాఖరులోగా జరుగనున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో 15 నిముషాలపాటు మాట్లాడిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, సెప్టెంబర్ 11వ తేదీన ఇక్కడకు వచ్చినప్పుడు మంత్రివర్గ విస్తరణ గురించి తాము కాంగ్రెసు అధిష్ఠానవర్గంలో చర్చిస్తామని తెలిపారు.

మంత్రివర్గ విస్తరణ గురించి ప్రధానితో ముఖ్యమంత్రి ప్రాథమిక చర్చలు మాత్రమే జరిపారు. మంత్రివర్గ విస్తరణకు శ్రీమతి గాంధి ఆయనకు అనుమతి యిచ్చినట్లు తెలుస్తున్నది. మంత్రివర్గ విస్తరణ విషయంలో అధిష్ఠానవర్గం ఉద్దేశ్యం తెలుసుకొందామని మాత్రమే ఆయన అనుకున్నందువల్ల ఆయన తమ వెంట జాబితా ఏదీ తీసుకురాలేదు. ఆయన మళ్లీ ఇక్కడకు వచ్చినప్పుడు విస్తరణ వివరాలుఖరారవుతాయి.

## విద్యా విషయక సమావేశాలు: మంత్రి శ్రీ మండలి సూచన

యయవాడ, ఆగస్టు 27: రాష్ట్ర జాతీయలు ఉపాధ్యాయ పరిషత్తు విజయవాడ శాఖ ఆధ్వర్యమున ఏర్పాటుచేయబడిన విద్యా విషయక ప్రథమ సమావేశము పురప్రముఖులు శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ పిల్లా వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. సభలో విద్యార్థులుని పెంచుటకును, ప్రయోగశాలలు కూడా తమ ఆఫీస్థాన్ని నిర్మించుకొనుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూడునెలల్లోగా (ఈ ఉత్తర్వు తెలియ చేయటం జరిగిన తేదీ లగాయతు) తమ ఇష్టాన్ని ఆయా వ్యక్తులు ప్రభుత్వానికి వ్యక్తపరచాలి.

లోగడ హైదరాబాద్ ప్రభుత్వ ఉద్యోగులకు, పాతపెన్షను నిబంధనలు ప్రయోజనకరం అయినవి. ముందు తెలియక లీవరు లైజుడ్ నిబంధనలు తమకు వర్తించ చేయాలని కోరుకొన్న ఒక పిటీషనరుకి, పుళ్ళీ ఒకసారి ఇష్టాన్ని వ్యక్తం చేసే స్వేచ్ఛ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల న్యాయస్థానం ఆదేశించటంలో ప్రభుత్వం యీ విషయం కొత్తగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

## కొత్త వంతెనల నిర్మాణానికి రు. 25 లక్షలు: మురుగు పారుదల మండలి మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27: ఆంధ్రప్రదేశ్ మురుగుపారుదల మండలి నిన్న మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు అధ్యక్షతను సచివాలయంలో సమావేశమై కొత్తగా వంతెనలు కట్టడానికి రు. 25 లక్షలు మంజూరు చేసింది.

ఈ వంతెనలు ఎక్కడ కట్టాలో జిల్లా మురుగుపారుదల మండలులు తీర్మానం చేస్తాయి. పనులు జరగటానికి ముందుగానే గొట్టిన వంతెనలకు ఇందులో మొదటి స్థానం ఇస్తారు. తరువాత సూటికి ఏజైన వంతులు (వజలు, లేక, ప్రజాసంస్థలు విరాళాలిచ్చే వాటికి ప్రాధాన్యం ఇస్తారు. ప్రజల అవసరాలనుబట్టి విజ్ఞప్తులను దృష్టిలోఉంచుకుని, కొత్తగా అవసరమైన చోట్ల తరువాత కడతారు.

ఈ ఏడాది జరగవలసిన పనులకు రు.6 కోట్ల 40 లక్షలు అవసరమైనవుండగా, రు.4 కోట్లు మాత్రమే కేటాయింపబడింది. పూర్వం కేంద్రం ఇచ్చిన రు. 3కోట్లబుణం, కరువుపనుల నుండి ఇచ్చిన రు. 1.5 కోట్లు, మురుగుపారుదల పనులవసూళ్ళ నుంచిప్రభుత్వ అప్పుక్రింద సర్దుబాటు చేసింది. ఆ విధంగా సర్దుబాటు చేయవద్దని ప్రభుత్వాన్ని కోరటానికి మండలి నిర్ణయించింది. గత ఆరేళ్ళుగా రు. 19.5 కోట్లు రైతుల నుంచి ప్రభుత్వం పన్నులుగా వసూలు చేసింది. మురుగు పనులకు మొదట్లో రు. 36 కోట్లు, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ఒంగోలు మండలాలలో ఖర్చు అవుతుందనుకున్న మురుగుపారుదల పనులు దాదాపు రు. 70 కోట్లు దాకా అయ్యేటట్లు అంచనాలు పెరిగాయి. పనులఖర్చులు సగం తాము పంచుకొనగలమని ప్రభుత్వం హామీ యిచ్చింది. ప్రణాళికేతర పనులుగా ఉన్న ఈ పనులు ప్రస్తుతం ప్రణాళికలకు మార్చ బడింది.

నిన్న సమావేశానికి పి. డబ్ల్యు. డి. కార్యదర్శి శ్రీ గోపాలకృష్ణ, చీఫ్‌ఇంజర్ శ్రీ ముత్రే, ఉభయగోదావరి, కృష్ణా, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, శ్రీ కుడిపూడి ప్రభాకరరావు, శ్రీ పి. కోటేశ్వరరావు, శ్రీమతి దొడ్డపనేని ఇందిర, శ్రీ పాండురంగారావు, శ్రీ బందారు వెంకట్రావు, శ్రీ కలిదిండి విజయనరసింహరాజు, శ్రీ కాజ రామానాథం హాజరయ్యారు.

## పాత పింఛను నిబంధనలు కోరుకునే స్వేచ్ఛ: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తన ఉద్యోగులు పాతపింఛను నిబంధనలు తమకి వర్తించేట్లుగా కోరుకొనుటకు మరొకసారి అవకాశం యిస్తూ, ఉత్తర్వులు జారీ చేసింది.

కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, విషయం సరిగా తెలియక, పాత పెన్షన్ నిబంధనలను (1961 మార్చి 31 నాటి నిబంధనలు) కోరుకొనలేదనే విజ్ఞప్తిని పురస్కరించుకుని యీ ఉత్తర్వులు జరిగినవి. అందుచేత తప్పని సరిగా వారికి 1961 సవరింపబడిన—లీవర్ లైజుడ్— పెన్షను నిబంధనలు వర్తింపబడినవి. చనిపోయిన ప్రభుత్వ ఉద్యోగుల వారసులు కూడా తమ ఆఫీస్థాన్ని నిర్ణయించుకొనుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూడునెలల్లోగా (ఈ ఉత్తర్వు తెలియ చేయటం జరిగిన తేదీ లగాయతు) తమ ఇష్టాన్ని ఆయా వ్యక్తులు ప్రభుత్వానికి వ్యక్తపరచాలి.

లోగడ హైదరాబాద్ ప్రభుత్వ ఉద్యోగులకు, పాతపెన్షను నిబంధనలు ప్రయోజనకరం అయినవి. ముందు తెలియక లీవరు లైజుడ్ నిబంధనలు తమకు వర్తించ చేయాలని కోరుకొన్న ఒక పిటీషనరుకి, పుళ్ళీ ఒకసారి ఇష్టాన్ని వ్యక్తం చేసే స్వేచ్ఛ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల న్యాయస్థానం ఆదేశించటంలో ప్రభుత్వం యీ విషయం కొత్తగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

## విజయవాడలో కార్డులపై కిరోసిన్ పంపిణీ

విజయవాడ, ఆగస్టు 27: విజయవాడలో కిరోసిన్ పంపిణీకి జిల్లా అధికారులు రూపొందించిన పథకం నేటినుంచి అమలులోకి వస్తుంది.

సబ్ కలెక్టర్ శ్రీ ఎస్. జెబర్జీ నిన్న రాత్రి పి. టి. ఐ. విలేఖరికి ఈ విషయం తెలియజేస్తూ, చిల్లర విక్రయ దుకాణాల నేటి నుంచే కిరోసిన్ సరఫరా చేయగలం దుకుంగాను కిరోసిన్ నిల్వలను తక్షణం వాటికి తరలించడానికి ఏర్పాట్లు జరిగాయి అని చెప్పారు.

ఈ పథకం కింద పట్టణంలోని వివిధ ప్రాంతాలలో లైసెన్సు పొందిన ప్రైవేటు పర్మిట్‌కుల ద్వారా ఎ, బి, సి, కార్డులు గల వారికి మూడు లీటర్ల కిరోసిన్, 'బి' కార్డులు గలవారికి రెండు లీటర్ల కిరోసిన్ ఇవ్వబడుతుందని ఆయన తెలియజేశారు.

వినియోగదారులు తమకు కిరోసిన్ సరఫరా చేసే ఎర్రటి చేరు తమ ప్రాంతంలోని సూపర్ బజారు శాఖ నుంచి తెలుసుకోవచ్చు.

## అనుబంధ పన్నులకు పార్లమెంట్ ఆమోదముద్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 27: ప్రస్తుతం దేశంలో ఏర్పడివున్న ద్రవ్యోల్బణ పరిస్థితిలో ప్రభుత్వ లోటును తగ్గించడానికి తీసుకు రాబడిన రెండవ ఫైనాన్స్ బిల్లులోని అనుబంధ పన్నుల ప్రతిపాదనలను పార్లమెంట్ ఆమోదించింది.

లోక్‌సభలో శుక్రవారే ఆమోదించబడిన ఈ బిల్లు నిన్న రాజ్యసభచే ఆమోదింపబడింది.

ఈ అనుబంధ పన్నుల ప్రతిపాదనలవల్ల వర్తమాన ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న కాలంలో 130 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం రాగలదని, పూర్తి సంవత్సరంలో 232 కోట్ల రూపాయల ఆదాయం రాగలదని అంచనా వేయబడింది.

బిల్లుపై చర్చకు అర్థికమంత్రి శ్రీ చవాన్ సమాధానమిస్తూ, పన్నుల సమీకరణకు అనుబంధ కృషి అవసరాన్ని సమర్థించారు. బిల్లును వ్యతిరేకించిన సభ్యులు కూడా లోటు పెరిగే అవకాశం ఉన్నదని అంగీకరించారని ఆయన పేర్కొన్నారు.

లోటుదారీ ద్రవ్య విధానాన్ని సమంజసమైన స్థాయికి తగ్గించడమే తమ దీర్ఘకాల లక్ష్యమని ఆయన అన్నారు. జనసామాన్యం వాడుకునే వస్తువులను ముట్టుకోకుండా ఉండడానికి ప్రయత్నించామని, ద్రవ్యోల్బణాన్ని కలిగించిన రీతిన ఆ పనిచేయడానికి తాము ప్రయత్నించామని శ్రీ చవాన్ వివరించారు.

కిరోసిన్, చక్కెర, కాఫీ, పాదరక్షలు, జూలు వస్త్రాల విషయంలో ఎగ్సైజు సుంకం పాలు 1964లో 33.5 శాతం ఉండగా అది 1974 నాటికి 17.9 శాతానికి క్రమంగా తగ్గిపోయిందని ఆయన తెలిపారు.

అనుబంధ బడ్జెట్‌ను ఆమోదించిన తర్వాత కూడా లోటుదారీ ద్రవ్య విధానం 8 వందల కోట్ల రూపాయల స్థాయిని చేరవచ్చునన్న హార్డ్‌స్టుప్ సభ్యుడు డాక్టర్ మాథ్యూ కురియన్ అంటూ పూర్తిగా నిరాధారమైనదని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

## సాంకేతిక ఉపాధ్యాయుల వేతనాల సమస్య

కర్నూలు, ఆగస్టు 27: సాంకేతిక విద్య ఉపాధ్యాయులకు వేతనపు స్కేళ్ళు పునర్వ్యవస్థీకరించాలని రాష్ట్రప్రభుత్వం వీరి విషయం పూర్తిగా విస్మరించిందని ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గారపాటి సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా సాంకేతిక విద్యను విస్తరింపచేయగలదన్నారు.

(స్వ.వి)

న్యూఢిల్లీ, ఆగస్టు 27: పారిశ్రామిక వాల్వుల తయారీ సంస్థలు ఇంతవరకు లైసెన్సుల పరిధిలో లేవు. వీటికి లైసెన్సుల విధానం వెంటనే అమలులోకి వచ్చినట్లు ప్రకటించబడింది.

పనిచేస్తున్న సంస్థలు, కొత్తగా నెలకొనే సంస్థలు అక్టోబరు 31వ తేదీలోగా లైసెన్సులు పొందవలసి ఉన్నది.

## రాజీనామా ప్రసక్తి లేదు: కాశ్మీర్ ముఖ్యమంత్రి ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 27: తాము పదవి నుంచి అక్టోబరులో వైదొలగబోవుచున్నట్లు కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను కాశ్మీర్ ముఖ్యమంత్రి మీర్‌ఖాసిం ఖండిస్తూ తాము రాజీనామా చేసే ప్రశ్నలేదన్నారు.

ఇక్కడికి 40 కిలోమీటర్ల దూరంలోని రేగాంలో జరిగిన బహిరంగసభలో శ్రీ ఖాసిం మాట్లాడుతూ, షేక్ అబ్దుల్లాకు ముఖ్యమంత్రి పదవిని యివ్వడానికై తాము అక్టోబర్ 2వ రాజీనామా ఇస్తున్నట్లు కొన్ని పత్రికలు ప్రకటించాయనీ, ఇలాంటి వార్తలవల్ల ఎవరికీ తోచ్చదనీ, ప్రజలలో అలజడిని మాత్రం కలిగించగలవనీ అన్నారు.

పుధుచ్చేరి, ఆగస్టు 27: పుండిచేరికు మూడు కిలోమీటర్ల దూరంలో వున్న క్రూసేడ్ దీవిని యాత్రికుల కేంద్రంగా అభివృద్ధి చేయాలని తమిళనాడు ప్రభుత్వం సంకల్పించింది.


### కావలెను

విజయవాడలో ఒక కాన్వెంటు స్కూలు (1 నుండి 7 తరగతులు) కు సమర్థవంతమైన అనుభవము గలిగిన రిటైర్డు టి.యిడి లేక ప్రధానోపాధ్యాయుడుకావలెను. వివరములతో దరఖాస్తులుపెట్టవలెను. బాక్సు నెం.2999 ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

### కావలెను

సోషలు, లెక్కల టి.యిడి. ఉపాధ్యాయులు, లేడీసెకండరీగ్రేడ్, బాలవాడి ఉపాధ్యాయులు కావలెను. దరఖాస్తులు వెంటనే పంపండి.

ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్
ప్రగతి నికేతన్,
సూర్యారావుపేట, విజయవాడ—2.

### ప్రకటన

తెనాలితాలూకా చినపరిమి గ్రామ కాపురస్తులు ఉయ్యూరు అప్పిరెడ్డిగారి కుమారుడు రామిరెడ్డిగారితరపున తెలియచేయునది:

నా క్లయింటు కుమారుడైన మదన మోహనరెడ్డి, దుర్వ్యసనాలకు లోనై తిరుగుచున్నాడు. అతనికి యే విధములయిన స్థిరచరాస్తులును లేవు. 17.8.74 తేదీ నాటికి మేజరు అయియున్నాడు. అక్రమ లాభమును పొందవలయునన్న దురుద్దేశ్యముతో తప్పుడు తేదీలు వేసుకుని, ప్రతిఫలము లేని ప్రామిసరీనోట్లను వ్రాయించుకొను ప్రయత్నములలో కొందరున్నట్లు నా క్లయింటునకు తెలియవచ్చినది. మదన మోహనరెడ్డి బాకీలు నా క్లయింటునుగాని వారి ఆస్తులనుగాని యే విధముగాను బ్రైండుచేయజాలవని సర్వులకును తెలియపర్చడమైనది.

మాధవపెద్ది నాగభూషణం, అడ్వకేటు.
తెనాలి. 19.8.74.

### ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్ళలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, సచిత్రవారపత్రిక మరియు భారతులకు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు స్కూల్ పిల్లలు కావలెను.

| | జిల్లా |
|---|---|
| చేబ్రోలు | గుంటూరు |
| ఈమని | " |
| చుండూరు | " |
| నేటిపాలెం | " |
| రావులపాలెం | తూర్పుగోదావరి |
| ద్రాక్షారామం | " |

మేనేజరు, ఆంధ్రపత్రిక.

### ప్రకటన

వీలునామా రిజిస్ట్రే

# శ్రీశైలం ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి: పుష్పగిరి పీఠాధిపతి విజ్ఞప్తి

(అంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27 : శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవిని అనుసరించి ధర్మకర్త అయిన తనకు అప్పగించాలని పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ విద్యాశంకరభారతీ స్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. పుష్పగిరి పీఠాధిపతుల విజ్ఞప్తిలో కొంత విషయమున్నట్లు తెలుస్తోంది.

"1841లో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు శ్రీశైలం దేవస్థానం నిర్వహణను తమ పరంగా ధర్మకర్తృత్వం హక్కులతో పుష్పగిరి పీఠాధిపతులకు శ్రీశైలం దేవస్థానం నిర్వహకత్వాన్ని అప్పగించారు. 1932లో మద్రాసు దేవాలయ బోర్డును పుష్పగిరి పీఠాధిపతుల ఆనువంశిక ధర్మకర్తలను అంగీకరించింది. 1928లో కర్నూలు సబ్—కోర్టు వారు ఇందులో వచ్చిన ఒక వ్యవహారంలో తీర్పు యిస్తూ, పుష్పగిరి పీఠాధిపతులే ఆనువంశ ధర్మకర్తలుగా ఉంటూ ధర్మకర్తల అధ్యక్షులుగా ఉండాలని, మిగతా వారిని కోర్టు నియమిస్తుందని తీర్పు ఇచ్చారు.

"1949లో పూర్వ పీఠాధిపతులు ఎవరు వస్త్యము లేనందున ప్రభుత్వమే ఆ మఠానికి ఒక కార్యనిర్వాహక ఉద్యోగిని నియమించి శ్రీశైలం దేవస్థాన యాజమాన్యాన్ని అరేళ్లపాటు తీసుకున్నారు. అయితే ఆ ఉత్తర్వులో పుష్పగిరి పీఠాధిపతుల ఆనువంశిక ధర్మకర్తృత్వం హక్కులకు భంగం లేదని తెలిపి ఉన్నారు 1954లో దేవాదాయ కమీషనర్ కూడా పీఠం ఆస్తుల నిర్వహణను మళ్లీ పీఠాధిపతులకు అప్పగించినపుడు, శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తృత్వం కూడా వారికే అప్పగిస్తామని చెప్పి ఉన్నారు రెండేళ్ల క్రితం ప్రస్తుత పీఠాధిపతులకు ధర్మకర్తృత్వం వారి ఆస్తి యజమాన్యాన్ని అప్పగించింది. వారు పీఠం ఆస్తులను వప్పగించుకున్నాక, ధర్మకర్తల మండలిలో వారి హక్కులను గూర్చి తెలిపే అవకాశం ఇప్పుడే వచ్చింది అందువల్ల ప్రభుత్వం పూర్వం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకునే సమయం ఆసన్నమైంది.

ప్రభుత్వం తమ మాటను తప్పకుండా పీఠాధిపతులను స్వాములవారికి అప్పగించినందువల్ల వారు అనేకసార్లు ఇచ్చిన హామీని ఇప్పుడు నిలబెట్టుకోవాలని పీఠాధిపతులు కోరుతున్నారు శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు ప్రస్తుతం తెనాలిలో చాతుర్మాస్య దీక్షలో ఉన్నారు

## జైపూర్ రైల్వే స్టేషన్ వద్ద వ్యాగన్లలో సరుకుల నిల్వలు

జైపూర్, ఆగస్టు 27 : వ్యాగన్ల నుంచి సరుకులు దింపడంలో జరుగుతున్న జాప్యం కారణంగాను, ఆ నిల్వలు యార్డ్ నుంచి తరలించడం మందకొడిగా జరుగుతున్నందున జైపూర్ రైల్వే స్టేషన్ వద్ద 400 కు పైగా వ్యాగన్లు సరుకులు పోయి వున్నాయని సర్దారు రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ వ్యాగన్లలో బొగ్గు ఇనుము, ఎలక్ట్రిక్ ఇతర వస్తువులు వున్నాయి. దీని ఫలితంగా జైపూర్ రైల్వే యార్డ్' సిగ్నల్స్ వద్ద వస్తువుల నిల్వలు పేరుకుపోయి వున్నాయి. ఇటీవలే సరిక్షిత మెరుగవడంతో జైపూర్లు వ్యాగన్లు లోడింగ్ సరిమరం చేయాల్సి వుంటుంది అధికారులు భావిస్తున్నారు.

—:o:—

## ఇద్దరు కిరోసిన్ వర్తకుల అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 27 : ప్రధాన రేషనింగ్ అధికారి అందజేసిన సమాచారం ఆధారంగా, సివిల్ విభాగం సిబ్బంది విద్యానగర్‌కు చెందిన రామ్‌నాథ్, నల్లకొండకు చెందిన శ్యాంలాల్ అనే ఇద్దరు చిల్లర కిరోసిన్ వర్తకులను 24వ తేదీన అరెస్టు చేశారు. ఈ వర్తకులిద్దరు ఎప్పటికప్పుడు ఎక్కువ కిరోసిన్ తీసుకొనివెడుతున్నా, ఆ కిరోసిన్ ప్రజలకు అమ్మడంలేదని, బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారని అనుమానించడమైనది. ఇద్దరిపైనా కాచిగూడా పోలీసు స్టేషన్‌లో కేసు రిజిస్టరుచేసి, జ్యూడిషియల్ కస్టడీలో రిమాండ్‌కు పంపారు.

## నాగభూమిలో శాంతికై గిరిజన నాయకుల సదస్సు

కోహిమా, ఆగస్టు 27 : నాగభూమిలోని అన్ని గిరిజన వర్గాల నాయకుల సదస్సు ఇటీవల జరుగుతోంది. అజ్ఞాతనాగాలకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య చర్చలు జరుగనలనికోరుతూ నాగభూమి శాంతి మండలి ఈ సదస్సులో నిర్దిష్టమయిన శాంతి ప్రతిపాదనలు చేస్తుంది.

నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ విజోల్ నిన్న ఇక్కడ విలేఖరులకు ఈ విషయాన్ని తెలియజేస్తూ శాంతిమండలి యిదివరకే ప్రకటించిన నాలుగు సూత్రాల పథకంలో ఈ ప్రతిపాదనలు వివరీకరించబడినాయని, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా సంప్రతింపులు జరపడానికి ఈ ప్రతిపాదనలు తగు ప్రాతిపదిక కాగలవని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

నాగభూమిలో పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని, ఈ పరిస్థితులలో అజ్ఞాత నాగాలను కలుసుకొని సమస్యలను పరిష్కరించుకోవడం సాధ్యమేనని తాను అభిప్రాయపడుతున్నానని ఆయన చెప్పారు.

అయితే రాష్ట్రంలో ఎలాంటి అరాచక చర్యలు జరిగినా, దవుర్జన్య చర్యలు జరిగినా వాటిని అణచివేయడానికి సకల చర్యలు తీసుకోవాలని తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. శాంతి కోసం ఎవర్నయినా, అజ్ఞాత నాగానాయకులలో ఏ నాయకుడినయినా కలుసుకోడానికి తాను సిద్ధంగా ఉన్నానని అయితే రక్తపాతం జరుగకుండా వారు జాగ్రత్త తీసుకోవాలని ఆయన చెప్పారు.

—:o:—

## క్రీడాసంస్థల స్వతంత్ర ప్రతిపత్తి: లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27. క్రీడా సంస్థల స్వయం నిర్ణయ ప్రతిపత్తిలో జోక్యం చేసుకునే ప్రశ్న లేదని ప్రభుత్వం నిన్న లోక్‌సభలో ప్రకటించింది. అయితే లోగడ జారీ చేసిన మార్గదర్శక సూత్రాల విషయమై వివిధ క్రీడా సమాఖ్యల నుంచి సమాధానాలు వచ్చిన తర్వాత భవిష్యత్ కార్యాచరణను గురించి నిర్ణయించడం జరుగుతుందని విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ అరవిందనీతమ్ చెప్పారు.

క్రీడా సమాఖ్యలో అంతకంటే రాజకీయాం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతున్నవని శ్రీ అర్జున్‌సేథి తదితరులు చేసిన ఆరోపణకు మంత్రి సమాధానమిస్తూ, భారత క్రికెట్ జట్టు ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో ఆడిన తీరు పట్ల నివేదిక సంపాదించి క్రికెట్ కంట్రోలు బోర్డును కోరడం జరిగిందన్నారు.

క్రీడా సంస్థల నిర్వహణ తీరును గురించి దర్యాప్తుకై ఉన్నత అధికార సంఘాన్ని వేయాలని శ్రీ శంకర్‌దయాళ్‌సింగ్ (కాం) కోరారు.

## ఆసియన్ క్రీడోత్సవాలకు భారత బృందం

న్యూఢిల్లీ, ఆగస్టు 27: టెహరాన్‌లో జరిగే ఏడవ ఆసియన్ క్రీడోత్సవాలలో పాల్గొన్న 168 మంది సభ్యులు గల భారత బృందంలో 153 మంది నిన్న ఉదయం ఎయిర్ ఇండియా విమానంలో టెహరాన్ బయలుదేరి వెళ్లారు.

రాము ఈ పోటీలలో మంచి ప్రతిభ చూపాలన్న కృతనిశ్చయంతో వున్నామని వారు చెప్పారు. మన దేశ ప్రజల శుభాకాంక్షలను మేము తీసుకుని వెడుతున్నాము. మా క్రీడాకారులు, అధికారులు దేశ ప్రతిష్ఠను కాపాడడానికి శాయశక్తులా కృషి చేస్తారు" అని ఈ జట్టు నాయకుడు శ్రీ విజయకుమార్ మల్‌హోత్రా అన్నారు.

## జపనీస్ టేబిల్ టెన్నిస్ జట్టు మద్రాసు రాక

మద్రాసు, ఆగస్టు 27 : ఏడుగురు సభ్యులు గల జపనీస్ టేబిల్‌టెన్నిస్ బృందం నిన్నటి విమానంలో ఇక్కడకు వచ్చింది. ఇక్కడ్నుంచి భారత్‌లో ఆయిదు వారాల పాటు పర్యటిస్తుంది.


## అ మ్మ కము

మంచి కండిషన్‌లో ఉన్న జిన్‌మ్యూజ్ కెమికల్ కెమిస్ట్రీ, బుక్స్, సీసాలు, సీసాలు కెపాసిటీతో ఎయిర్‌కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, రెఫ్రిజిరేటర్లు, కొత్త స్టెరిలైజర్లు లేదా, లార్జిన్ టాబ్లెట్ స్టాక్‌లు లోకాలిటీ ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండిషన్ షర్ నూలాలు, ఎ. సి. కంప్రెసర్లు, ఇతర మిషన్ బుల్టులు, కెమికల్స్, స్టెయిన్‌లెస్ స్టీలు మరియు వెండితో పాటు పాత్రలు మ. కల్కులు, క్రోకరీ మొదలైన అన్ని ఎయిర్‌కండిషన్డ్ హాలులకు వెండివి అమ్మబడును గలదు.

ఏ వ ర ము ల కు

బాక్సు నం. 2995, కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ-3.


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.



పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి సదని నుండి నిరసిస్తున్న శ్రీ వి. వి. గిరికి 22వ తేదీన పార్లమెంటు సెంట్రల్ హాలులో వీడ్కోలు ఇచ్చారు. ఆ సందర్భంలో సభాపతి శ్రీ ధిల్లాన్ చిత్రకళాభితమైన రాంశ్యపతకాన్ని బహూకరించినప్పటి దృశ్యం.

# ఆహార సమస్యపై విప్లవమే రావచ్చు: రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : ప్రభుత్వం కనుక లహారధాన్యాల సరఫరా విషయంలో ఆచరణ సాధ్యమయిన విధానాన్ని అవలంబించక పోయినట్లయితే దొమ్మీలనే కాదు విప్లవాన్ని కూడా ఎదుర్కోవలసి వస్తుందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. జి. కులకర్ణి నిన్న రాజ్యసభలో ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

వాస్తవమయిన లోకానికి దూరంగా ఆహార శాఖ మంత్రి శ్రీ ఎ. పి. షిండేకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలో ఆహారపదార్థాల విషమ పరిస్థితి గురించి సభలో నేడు చర్చ జరిగింది. దేశంలో ప్రత్యక్షంగానయినా, పరోక్షంగా నయినా అలజడి పుట్టించవలసిన సభ్యులకు శ్రీ షిండే పదేపదే విజ్ఞప్తి కావించారు. దేశంలో ఆహారపదార్థాలు గత ఏడాదికన్నా 70 నుంచి 90 లక్షల టన్నుల వరకు అధికంగా ఉన్నాయని, గోధుమల విషయంలోనే కొంత సమస్యను ఎదుర్కోవలసి వస్తున్నదని ఆయన చెప్పారు.

ప్రభుత్వ ధాన్య సేకరణ విధానాన్ని పలువురు సభ్యులు విమర్శించారు. అన్ని రాష్ట్రాలకు ఒకే విధమైన సేకరణ పద్ధతిని నిర్దేశించడం ఆచరణసాధ్యమైనది కాదని మంత్రి పేర్కొన్నారు.

ధరలపై నిర్దిష్టమైన ఆంక్షలను విధిస్తూ ప్రభుత్వం యిటీవల జారీచేసిన ఉత్తర్వు ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు దారితీసిందని శ్రీ కులకర్ణి ఫిర్యాదు చేశారు.

—:o:—

## రాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవం: జనసంఘ్ బహిష్కరించలేదట

న్యూఢిల్లీ, ఆగస్టు 27 : కొత్త రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని బహిష్కరించాలని తమ పార్టీ నిర్ణయించిందన్న విషయాన్ని జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వాని ఖండించారు.

మా పార్టీ ఈ ప్రమాణ స్వీకారోత్సవాన్ని బహిష్కరించలేదు. కానాలని మేము ఆ ఉత్సవానికి హాజరు కాకపోవడం కూడా జరగలేదు. పైగా జనసంఘ్ పార్టీకివెందిన ఢిల్లీమేయర్ శ్రీ కేదర్‌నాథ్ సహని ఈ ఉత్సవానికి హాజరయ్యారు కూడా" అని శ్రీ అద్వాని ఒక ప్రకటనలో తమ పార్టీ వైఖరిని వివరించారు.

అయితే ఈ ఉత్సవం ఏర్పాటు చేసిన తీరు అస్వీకారాలు పంపిన పద్ధతి వింతగావున్నదని, ఒకవేళ ఎవరైనా ఈ ఉత్సవాన్ని బహిష్కరించినా, అది అనుమానాస్పదం కాబోదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి పదవికి ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ త్రిదిబ్ చౌధురిని కాని, జనసంఘ్ నాయకుడు శ్రీ వాజ్‌పాయిని గాని ఈ ఉత్సవానికి ఆహ్వానించలేదని, ఇలాగే ఆహ్వానాలు పంపబడిన ప్రతిపక్ష నాయకులు ఇంకా కొందరున్నారని శ్రీ అద్వాని ఆరోపించారు.

## అమెరికా నుంచి కొవ్వు దిగుమతి తగ్గింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 27: సబ్బుల ఉత్పత్తికి అవసరమయిన కొవ్వు దిగుమతిని తగ్గించాలని ముఖ్యంగా అమెరికా నుంచి ఈ కొవ్వు కోసం అధారపడడాన్ని కూడా తగ్గించాలని ప్రభుత్వం విధానంగా పెట్టుకొన్నదని పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ డి. కె. బారువా నిన్న రాజ్యసభలో చెప్పారు.

1966 వరకుకొవ్వు లేకుండానే భారత్‌లో సబ్బుల ఉత్పత్తి జరిగిందని, 1966 లో పి. ఎల్. 480 క్రింద భారతదేశం అమెరికా నుంచి కొవ్వు దిగుమతిని ప్రారంభించినదని ఏటా 40 కోట్ల రూపాయల మేరకు విదేశీ మారక ద్రవ్యం అమెరికాకు పోతోందని ఆయన చెప్పారు.

వీలయినంత త్వరలో కొవ్వు వినియోగాన్ని తగ్గించాలన్నది ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు.

శ్రీ హెచ్. డి. మాలవీయ ప్రభృతులు ప్రశ్నలకు సమాధానమిస్తూ, మూలధన ధరలు, కొవ్వు ధర పెరిగి పోవడం వల్ల దేశంలో సబ్బుల కొరత ఏర్పడిందన్నారు. సబ్బులధరలను పెంచే విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

—:o:—

## కాశ్మీర్ ఐక్యతకు షేక్ అబ్దుల్లా విజ్ఞప్తి

శ్రీనగర్, ఆగస్టు 27 : కాశ్మీర్, జమ్ము, లడక్ ప్రాంతాలలో ఐక్యత సాధనకు లడక్ జాతీయులు తోడ్పడాలని షేక్ అబ్దుల్లా విజ్ఞప్తి చేశారు.

25 సంవత్సరాల తర్వాత ప్రథమంగా కాశ్మీర్ సమస్యల పరిష్కారానికి ఈ మూడు ప్రాంతాల ప్రజలు పరస్పరం సహకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

షేక్ అబ్దుల్లా రేపటి వరకు ఇక్కడ ఉంటారు. బుధవారంనాడు లేహ్ పట్టణానికి వెడతారు.

—:o:—

## యూనిట్ ట్రస్టు ధరలు

బొంబాయి, ఆగస్టు 27 : యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియావారి యూనిట్ కొనుగోలు ధర రు. 10.05, అమ్మకం ధర రు. 10.35. ఈ ధరలలో నేటి వరకు మార్పులేదు.


హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు :— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ (సెకండ్ ఫ్లోర్) 3.186, మౌంట్ రోడ్, మద్రాసు—600002.

తల నొప్పా?

2 ఆస్ప్రో వేసుకోండి

ఎక్కువ ఆస్ప్రో నొప్పిని అతిక్రమించి తగ్గించును

ASPRO

A.G.64.TL

ఇదా వెయిటింగు సమయం ఇదే!

ఫిక్స్ డిపాజిట్లపై 10% వరకూ వడ్డీని ఆర్జించండి

గడువు పూర్తికాని ఫిక్స్ డిపాజిట్లపై కూడా మేము పెరిగిన వడ్డీ రేట్లతో వడ్డీని ఇస్తాము.

బ్యాంక్ ఆఫ్ ఇండియా

మీ లైన సేవకు అంకితమైనది

RAAS/6/DM/0010TL

అధిక దిగుబడినిచ్చే IR-8, పద్మ మరియు జయ లాంటి సరికొత్త వరి రకాలు క్రిమి మరియు బూజు తెగుళ్ళను సమర్థవంతగా గురి కాగలవని తెలుసుకొన బడింది.

అధికంగా వరి పండించడానికి మనదేశం చేస్తున్న కృషిలో ప్రభుత్వానికి ఇది తీపని అనూహ్యం. మా పరిశోధన లాబొరేటరీలో అభివృద్ధి పరచబడిన "స్టెప్టోసైక్లిన్ మరియు అరియోఫంగిన్"ల క్రిమి మరియు బూజు సంబంధమైన జాత్యమును నిరోధించి వరి విత్తనాలను, మొక్కలను సంపూర్ణమైన రక్షణ విత్తగలవు. వాటిని ఉపయోగించటం చాలా తేలిక.

విత్తనాలను నర్సరీ మంచం "స్టెప్టోసైక్లిన్ మరియు ఆరియోఫంగిన్" సొల్యూషన్‌లో నానబెట్టండి. నాటే ముప్పుదు నాలుగైన, అరైన మొక్కలు పెరిగే సమయంలో, ఆరుసార్లైన స్ప్రే చెయ్యండి.

ఇది చాలా సులభమైనది, పొదుపైనది మరియు లాభదాయకమైనదని అనేక ప్రయోగాత్మకమైన వ్యవసాయ క్షేత్రాలలో వారి ఋజువు చేయబడినది.

ఇతర వివరాలకు ఈ క్రింది ఎడ్రెసును వ్రాయండి:

HAI

హిందూస్తాన్ యాంటిబయొటిక్స్ లిమిటెడ్

(ఒక భారత ప్రభుత్వ సంస్థ) పింప్రి-పూనా-18.

ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిబ్యూటర్లు: M/s ఉషా ఇంగ్రో కెమికల్స్, సికింద్రాబాద్

Trade Mark/HA-7/35-TL

"నా గ్రాఫ్ లెక్స్ నేను అంటే నాకు ఎంతో అభిమానం, ప్రేమ...

SAA/HPF/1379

... ఇండూతో ప్రక్కచిన్న వ్యాపారం కూడా సాగుతూంది"

ఆర్. కృష్ణన్ గూర్చిమీరు వినేవుంటారు. భారత దేశపు సుప్రసిద్ధ ఫొటోగ్రాఫర్లలో ఒకడు. రాయల్ ఫొటోగ్రాఫిక్ సొసైటీ సభ్యుడు. ఇతడు ఇండూను గూర్చి అనుకొనేది ఇది.

"మంచి రోల్ ఫిల్మ్ మరియు బ్రోమైడ్ పేపరు ఇచ్చే ఫలితాలన్నీ ఇండూ ఇస్తుంది. స్వచ్ఛమైన వర్ణ వైవిధ్యము, భావస్ఫుటత, అవిరళమైన విశిష్టత, కణికా సౌందర్యము ఇస్తుంది. అతి సులభంగా లభిస్తుంది కూడా.

"అందుచేత నేను నా గ్రాఫ్‌లెక్స్ తరువాత ఇండూనే ఎక్కువగ అభిలషిస్తాను."

ఇండూ శ్రేణి—భారతదేశపు స్వావలంబన ఉద్యమంలో ముఖ్యపాత్రను వహిస్తూంది

ఇండూ రోల్ ఫిల్మ్. ఇండూ ఫొటోగ్రాఫిక్ పేపర్లు. ఇండూ ×రే ఫిల్ము. ఇండూ సీనీ పాజిటివ్. ఇండూ సీనీ-సౌండ్ నెగెటివ్. ఇండూ మీడియం కాంట్రాస్ట్ గ్రాఫిక్ ఆర్ట్‌ఫిల్మ్. ఇండూ డయాపోజిటివ్. ఇండూ డాక్యుమెంట్ కాపీయింగ్ పేపరు.

హిందుస్తాన్ ఫొటోఫిల్మ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్.,
(భారతీయ ప్రభుత్వము నేపట్టిన సంస్థ)
ఇండూనగర్
ఉదగమండ్ 643 005

ఇండూ విశిష్టతకు ప్రామాణ్యతనిస్తుంది. నలుపు మరియు తెలుపులో.